





www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 5 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 327 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం రేవంత్ భేటీ..




# 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి



**సీఎంఆర్ డెలివరీ సమయం పొడిగించండి**
**4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించండి**
**కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి వినతి**
**మహిళా సమాఖ్యలకు బస్సులు అద్దెకు ఆర్టీసీకి.. బస్సుపై నెలకు రూ.77,220 రాబడి**
**కొనుగోలుకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వనున్న ప్రభుత్వం**
**ఈ నెల 8న తొలి విడతగా 150 బస్సుల ప్రారంభం**

**న్యూఢిల్లీ, మార్చి 4 (అక్షరం న్యూస్):**
పౌర సరఫరాల శాఖకు సంబంధించి తెలంగాణకు రావాల్సిన రూ.1,891 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖల మంత్రి ప్రహ్లాద్ జోషిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రితోపాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కలిశారు. ప్రహ్లాద్ జోషి నివాసంలో ఉదయం, సాయంత్రం రెండుసార్లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2014-15 వానాకాలం సీజన్‌లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు రూ.1,468.94 కోట్లు రావాల్సి ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లుగా ఇవి పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. అప్పట్లో అదనపు లెవీ సేకరణకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని చెప్పారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన అదనపు బియ్యం, 2022 ఏప్రిల్‌లో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకుని రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కోరారు.

## మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన
# రేవంత్ సర్కార్




**హైదరాబాద్, మార్చి 4(అక్షరం న్యూస్):**
అంతర్జాతీయ మహిళ దినోత్సవం మరికొద్ది రోజుల్లో రానుంది. అలాంటి వేళ తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లించనుంది.
ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించనున్నారు.

మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మీ పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్త్తున్నారు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు..

# పదవుల కోసం పైరవీలు వద్దు

**పని చేసేవారి వివరాలు తెప్పించుకుంటా**
**కష్టపడే వారికి న్యాయం జరుగుతుంది**
**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**
**పార్టీ అంశాలు బయట మాట్లాడితే వేటు**
**రాహుల్‌ను పీఎం చేసేందుకు కృషిచేయండి: మీనాక్షి నటరాజన్**

**హైదరాబాద్, మార్చి 4(అక్షరం న్యూస్):**
"మీరు పదవుల కోసం పైరవీలు చేయాల్సిన అవసరం లేదు. పార్టీ కోసం కష్టపడుతున్న వారి వివరాలను నేనే స్వయంగా తెప్పించుకుంటాను. కచ్చితంగా న్యాయం చేస్తాను" అని.. మెదక్, మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని కాంగ్రెస్ నేతలకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా.. కులగణన ద్వారా అణగారిన కులాలకు జరిగే ప్రయోజనం, వర్గీకరణ అంశాలకు క్షేత్రస్థాయిలో



# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం..

## విద్యార్థుల కోసం హెల్ప్ లైన్ నెంబర్

**హైదరాబాద్, మార్చి 4(అక్షరం న్యూస్):**
ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డ్ సర్వం సిద్ధం చేసింది. మొదటి సంవత్సరం పరీక్షలు.. రేపటి నుంచి అంటే.. మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే ద్వితీయ సంవత్సరం పరీక్షలు మార్చి 6వ తేదీ నుంచి మొదలవనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో అబ్బాయిలు



# 'గాంధీ'లో మంత్రి దామోదర తనిఖీలు

**వైద్యులు, ప్రొఫెసర్ల గైర్హాజరుపై ఆగ్రహం**
**20 మందికి నోటీసులు ఇవ్వాలని ఆదేశం**



## సకల సదుపాయాలతో
# అర్బన్ పార్కులు


**హైదరాబాద్ చుట్టూ 59 చోట్ల**
**సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పని చేసుకునేలా తీర్చిదిద్దాలి**
**పీపీపీ పద్ధతిలో టూరిజం ప్రాజెక్టులు**
**అధికారులతో భట్టి విక్రమార్క, జూపల్లి**

**హైదరాబాద్, మార్చి 4(అక్షరం న్యూస్):**
ప్రజల మానసిక ఒత్తిడిని దూరం చేయడానికి హైదరాబాద్ చుట్టూ సకల సదుపాయాలతో అర్బన్ పార్కులను అభివృద్ధి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. హైదరాబాద్ చుట్టూ 59 బ్లాక్‌లను గుర్తించి అర్బన్ పార్కులుగా అభివృద్ధి



# ఛత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్

## ముగ్గురు నక్సల్స్ మృతి..



# 1,891 కోట్ల బకాయిలు చెల్లించండి

2021 జూన్ నుంచి 2022 ఏప్రిల్ వరకు నాన్ నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎఫఎసఏ) కింద పంపిణీ చేసిన బియ్యానికి రూ.79.09 కోట్ల బకాయిలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) గడువును ప్రతినెలా కాకుండా కనీసం నాలుగు నెలలకు పొడిగించాలని కోరారు. అప్పుడే సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని అన్నారు.
రాష్ట్రానికి పీఎం కుసుమ్ కింద గతంలో ఇచ్చిన 4 వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి అనుమతులు పునరుద్ధరించాలని ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు గతంలో 4 వేల మెగావాట్లకు అనుమతులు ఇచ్చిన కేంద్రం.. తర్వాత దానిని వెయ్యి మెగావాట్లకు కుదించిందని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖకు సంబంధించి పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై ప్రహ్లాద్ జోషితో చర్చించినట్లు తెలిపారు. సుమారు రూ.2 వేల కోట్లు కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సి ఉందని అన్నారు. బకాయిలు విడుదల చేయాల్సిందిగా కేంద్ర మంత్రిని కోరామన్నారు. అన్ని అంశాలపైనా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# 'గాంధీ'లో మంత్రి దామోదర తనిఖీలు

**హైదరాబాద్, మార్చి 4(అక్షరం న్యూస్):**
గాంధీ ఆస్పత్రిలో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆస్పత్రికి చేరుగానే నేరుగా ఔట్ పేషెంట్ వార్డుకు వెళ్లిన మంత్రి... రోగులతో మాట్లాడారు. గాంధీ ఆస్పత్రిలో అందుతున్న సేవలు, మందుల సరఫరాపై ఆరా తీశారు. ఆ తర్వాత ఓపీ వార్డు వెనుక వైపు ఉన్న మదర్ అండ్ చైల్డ్ సెంటర్ (ఎంసీహెచ్)వార్డులో తనిఖీలు చేశారు. ఈ సెంటర్‌లోని 5వ అంతస్తులో విధులు నిర్వర్తిస్తున్న నర్సులు, గైనకాలజీ విభాగాధిపతులతో మాట్లాడారు. వైద్య రికార్డులు, అటెండెన్స్ రిజిస్టర్లు తీసుకురావాలని మంత్రి ఆదేశించగా.. అరగంట వరకూ జాప్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ డాక్టర్ ఎన్ని గంటలకు వస్తున్నారన్న సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఇలాగైతే కష్టమేనని వైద్యులు, నర్సులపై మండిపడ్డారు. ఉదయం 12 గంటలకు కూడా ఓపీకి రాని వైద్యుల వివరాలతో నివేదిక తయారు చేసి, తన వద్దకు తీసుకురావాలని ఆదేశించారు. ఓపీలో ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు కనిపించకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలోని ఐవీఎఫ్ సెంటర్‌ను ప్రారంభించి ఎనిమిది నెలలు అవుతున్నా.. సేవలు ప్రారంభించకపోతే ఎలా? అని నిలదీశారు. మంత్రి పర్యటించినప్పుడు సుమారుగా 20 మంది విధుల్లో లేరని తెలిసింది. ఈ సందర్భంగా వారందరికీ షోకాజ్ నోటీసులు ఇవ్వాలని వైద్య విద్య సంచాలకుడు నరేంద్రకుమార్‌ను మంత్రి ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని స్పష్టం చేశారు.

'నర్సింగ్ కౌన్సిల్' అక్రమాలపై విచారణ!

నర్సింగ్ కౌన్సిల్‌లో జరుగుతున్న అక్రమాలపై 'నర్సింగ్ కౌన్సిల్ పైసా వసూల్' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో మంగళవారం ప్రచురితమైన కథనం కలకలం సృష్టించింది. కౌన్సిల్ అధికారుల వసూళ్ల పర్వంపై మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని ఆరోగ్య శాఖ కార్యదర్శిని ఆదేశించారు. కాగా, కౌన్సిల్ అక్రమాలపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్ బృందాలూ రంగంలోకి దిగాయి. కాలేజీల నుంచి వసూళ్ల పర్వంపై పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించే పనిలో ఉన్నాయి.

# పదవుల కోసం పైరవీలు వద్దు

విస్తృతంగా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. పార్టీలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తామని, పార్టీ అంతర్గత విషయాలను బయట మాట్లాడితే వేటు పడటం ఖాయమని హెచ్చరించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో.. మెదక్, మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ నేతలతో మంగళవారం ఆమె వేర్వేరుగా సమావేశమయ్యారు. మెదక్ నియోజకవర్గ సమీక్షలో మంత్రి దామోదర రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి, పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఇతర నాయకులు పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ రెండు సమావేశాల్లోనూ పార్టీ నేతలకు మీనాక్షి దిశానిర్దేశం చేశారు. సోషల్ మీడియా వేదికగా బీజేపీ, బీఆర్ఎస్‌ను విమర్శించాల్సిన నేతలు..

%యూట్యూబ్% ఛానల్ ఫాలో అవ్వండి

సొంతపార్టీ నేతలపైనే ఎక్కువగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీలో ఏదైనా అన్యాయం జరిగినా, అంతర్గతంగా సమస్యలున్నా నేరుగా తనకు చెప్పాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు ఎందుకు తగ్గాయంటూ పార్టీ నేతలను ఆమె ఆరా తీయగా.. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి భారీగా బదిలీ అయ్యాయని, ఈ నేపథ్యంలోనే ఓట్లు తగ్గాయని రెండు నియోజకవర్గాల నేతలూ వివరించారు. కాగా.. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు అందుతున్నా సరిగా అందట్లేదంటూ బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందనే విషయాన్ని నేతలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పని చేస్తూ బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలను తిప్పి కొట్టాలని మీనాక్షిసూచించారు. నియోజకవర్గాల ఇన్‌చార్జులు బాధ్యతతో పని చేయాలని.. వారి వల్ల సమస్యలు వస్తే వారిని తొలగిస్తామని స్పష్టంచేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తమను ఇబ్బంది పెడుతున్నారంటూ స్థానిక నేత కాట శ్రీనివాసగౌడ్ ఫిర్యాదు చేశారు. సమస్య పరిష్కారం కోసం వేసిక కమిటీ ఇంతవరకూ నివేదిక ఇవ్వలేదని తెలిపి.. వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనికి ఆమె.. పాత, కొత్త నేతల సమస్యలు ఉన్న చోట్ల సమన్వయ కమిటీలు వేసుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న మహేశ్‌కుమార్ గౌడ్.. పార్టీలో కొత్త, పాత నేతలు ఐక్యతతో ముందుకు సాగాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన చేశారు. పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలని.. మండల కమిటీల పనితీరుపైన పునః సమీక్ష చేసుకోవాలని సూచించారు. కాగా.. మీనాక్షి నటరాజన్ బుధవారం గాంధీభవన్‌లో పార్టీ అనుబంధ సంఘాల చైర్మన్లతో భేటీ కానున్నారు. అనంతరం ఆదిలాబాద్, పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం..

4,97,528 మంది ఉండగా.. అమ్మాయిలు 4,99,443 మంది ఉన్నారు. వీరి కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు1,532 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసింది.

మరోవైపు ఇంటర్మీడియట్ పరీక్షలకు ఈసారి కూడా ఒక్క నిమిషం ఆలస్యమనే నిబంధనను ఎత్తివేస్తున్నట్లు ఇంటర్ బోర్డు ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల వరకు అంటే.. ఉదయం 9.05 గంటల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని బోర్డు స్పష్టం చేసింది. పరీక్షా కేంద్రానికి కాస్త ముందుగా చేరుకుంటే ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశాలు చాలా వరకు తగ్గుతాయని బోర్డు అధికారులు విద్యార్థులకు సూచించారు. ఇక నిబంధనల ప్రకారం ఉదయం 8.45 గంటల నుంచి 9 గంటల మధ్య.. విద్యార్థులకు ఓఎంఆర్ పత్రాన్ని అందజేస్తారు. వీటిని విద్యార్థులు పూర్తి చేయాల్సి ఉంటుంది.

పరీక్షల వేళ.. విద్యార్థుల కోసం బోర్డు కీలక నిర్ణయాలు..

ఈసారి ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్ ముద్రించారు. దీనిని స్కాన్ చేస్తే పరీక్షా కేంద్రం లొకేషన్ సులువుగా తెలుసుకోవచ్చు.

పరీక్షకు ఒక రోజు ముందు కేంద్రాన్ని పరిశీలిస్తే అన్ని విధాలా మంచిది.

ప్రశ్నపత్రంపై సీరియల్ నెంబరు ముద్రిస్తున్నారు. దీంతో ఏ నెంబర్ ఉన్న పేపర్.. ఏ విద్యార్థికి వెళుందో సులువుగా తెలుస్తుంది. ఒకవేళ అది బయటకు వచ్చినా వెంటనే ఏ పరీక్షా కేంద్రం, ఏ విద్యార్థిదనే విషయాన్ని సులభంగా గుర్తించవచ్చు.
ఈ పరీక్షల వేళ.. స్మార్ట్ వాచ్‌లతోపాటు అనలాగ్ వాచ్‌లను సైతం నిషేధిస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సారి పరీక్షల వేళ.. చేతి గడియారాలనూ కూడా అనుమతించడం లేదు.
ఇంటర్ బోర్డు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ని ఏర్పాటు చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని సీసీ కెమెరాలను ఈ కేంద్రంతో అనుసంధానించారు. మొత్తం 75 మంది సిబ్బంది.. ఈ పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించనున్నారు.

విద్యార్థుల పరీక్షలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఈ హెల్ప్‌లైన్ నెంబరు 92402 05555 ను సంప్రదించవచ్చునని బోర్డు కార్యాలయం ఓ ప్రకటనలో స్పష్టం చేసింది.

మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమైనాయి. మార్చి 1వ తేదీ నుంచి మొదటి సంవత్సరం, మార్చి 3వ తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు.. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకొనేందుకు వాట్సప్ నెంబర్‌ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

# పట్టభద్రులూ.. మీకు ఓటేయడం తెలుసా..?

కరీంనగర్,: అసలు వీళ్ళు పట్టభద్రులేనా%?% చదువుకునే డిగ్రీ పాస్ అయ్యారా అనే అనుమానం తలెత్తే పరిస్థితులు దర్శనమిచ్చాయి. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడున్నర లక్షలకు పైగా ఓటర్లు ఉండగా, 2,50,028 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం లో జరుగుతున్న కౌంటింగ్ లో 27,671 చెల్లని ఓట్లను అధికారులు గుర్తించారు.

ఇంత పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు వేసిన పట్టభద్రులను ఏమనాలని ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తుంది. చదువుకొని డిగ్రీ పాసైన వాళ్ళు కనీసం ఓటు ఎలా వేయాలని అవగాహన లేకపోతే ఎలా అని విమర్శిస్తున్నారు. పట్టభద్రుల నిర్లక్ష్యం ఎవరి కొంప ముంచుతుందోనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. పట్టభద్రుల మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది.



# తనదైన శైలిలో ముందుకు వెళ్తున్న మీనాక్షి నటరాజన్ ..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యురాలిగా మీనాక్షి నటరాజన్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆమె తనదైన శైలిలో ముందుకు వెళుతున్నారు. ఆ క్రమంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో పార్టీ పార్లమెంట్ వారీగా మంగళవారం నుంచి సమీక్షలు చేయనున్నారు. గాంధీ భవన్‌లో 2 గంటల నుండి సమీక్షలు నిర్వహిస్తారు. ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు మెదక్, సాయంత్రం 5 గంటలకు మల్కాజ్ గిరి పార్లమెంట్‌పై సమీక్ష జరుపుతారు.

బుధవారం ఉదయం 11 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2 గంటలకు అదిలాబాద్, సాయంత్రం 5 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంపై మీనాక్షి నటరాజన్ సమీక్ష నిర్వహిస్తారు. ఈ సమీక్షలకు హాజరుకావాలని ఆయా నియోజకవర్గ మంత్రులు, ఇంచార్జీ మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులకు పిలుపిచ్చారు. పార్టీ పరిస్థితులు, సమస్యలు, పరిష్కార మార్గాలపై మీనాక్షి నటరాజన్ చర్చించనున్నారు.
మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆయా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించవచ్చు. కాగా ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు. ఆమె స్థానంలో మీనాక్షి నాటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే.

## మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన

# రేవంత్ సర్కార్

ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకుముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.

క్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటరు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని అమలు చేస్తోంది. దీంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం.. తెలంగాణ మహిళలకు మరో గుడ్ న్యూస్ అనే అభిప్రాయం సర్వత్ర వినిపిస్తోంది.

## సకల సదుపాయాలతో

# అర్బన్ పార్కులు

చేయడానికి ఇప్పటికే అటవీ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసిందని, టూరిజం శాఖ సైతం కొత్త ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేయాలని సూచించారు. సచివాలయంలో మంగళవారం ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక, పురావస్తు శాఖలకు సంబంధించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో వారు మాట్లాడారు. వర్క్ ఫ్రం హోం చేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను దృష్టిలో పెట్టుకొని, ఆయా ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులను తీసుకురావాలన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అక్కడికి వచ్చి పని చేసుకోవడానికి కావలసిన ఆహ్లాదకరమైన వాతావరణం, వసతులు, తగిన భద్రత, వైఫై తదితర సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. పీపీపీ పద్ధతిలో టూరిజం ప్రాజెక్టులను చేపట్టడానికి చాలా సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని, ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

కాగా, వచ్చే ఏడాది నిర్వహించనున్న సమ్మక్క-సారలమ్మ జాతర, సరస్వతి (గోదావరి) పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని, ఇప్పటి నుంచే ఏర్పాట్లు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. దేవాదాయ, అటవీ-పర్యావరణ శాఖల బడ్జెట్ ముందస్తు సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.వందల కోట్లతో నిర్మించనున్న రహదారులు, పుష్కర ఘాట్లు భవిష్యత్తులోనూ ఉపయోగపడేలా ఉండాలన్నారు. పర్యాటకులను ఆకర్షించేలా టైగర్ రిజర్వ్‌ఫారెస్ట్ ప్రాంతాలను తీర్చిదిద్దాలని సూ చించారు. ఆరు ప్రధాన ఆలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై చర్చించారు.

# చత్తీస్‌గడ్‌లో ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్‌లోని ధామ్‌తారి జిల్లాలో నేడు ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు హతమయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి.. ఇక మావోల శిబిరాన్ని డీఆర్‌జీ సైనికులు ధ్వంసం చేశారు. ఖల్లారి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాదగిరి అడవుల్లో 25 నుంచి 30 మంది మావోలు ఉన్నట్లు సమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. నేపథ్యంలోనే వారు తారసపడటంతో కాల్పులు ప్రారంభమయ్యాయి.. ఆగిన తర్వాత పరిసరాలలో తనిఖీ నిర్వహించగా, ముగ్గురు మావోయిస్ట్ ల మృతదేహాలు కనిపించినట్లు అధికారులు వెల్లడించారు.. కాగా, సోమవారం కూడా ఇదే ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో కూడా ఇద్దరు నక్సల్స్ హతమయ్యారు.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం రేవంత్ భేటీ..


### ధాన్య సేకరణ బకాయిలు విడుదల చేయండి.
### కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి కి రేవంత్ వినతి..

**న్యూఢిల్లీ, మార్చి 4 (అక్షరం న్యూస్):**


2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ నేడు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలసి కేంద్ర మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా గతంలో ఉన్న బకాయిలు విషయాన్ని ప్రస్తావించారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. దాదాపు అరగంట పాటు కొనసాగిన చర్చల్లో పిడిఎస్ రైస్ విషయం కోటా పెంచాలని కోరినట్లు సమాచారం. అరగంట పాటు సాగిన ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీపై చర్చించినట్లుగా తెలుస్తోంది.

ఇక సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తో భేటీ కానున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు, పలు అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రితో చర్చించనున్నారు. అదేవిధంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో రైల్ ఫేజ్-2, రిజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయాలని కోరనున్నారు. అనంతరం సీఎం రేవంత్ కాంగ్రెస్ అధిష్టాన పెద్దలను కలిసే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై వారితో సుధీర్ఘంగా చర్చించనట్లుగా తెలుస్తోంది.

## అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన మంత్రి పొంగులేటి కి స్వాగతం పలికిన తుళ్లూరి బ్రహ్మయ్య ,మువ్వా విజయబాబు ...



హైద్రాబాద్ / శంషాబాద్ / మార్చ్ 4 / అక్షరం న్యూస్ -
అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన రాష్ట్ర రెవెన్యూ ,గృహనిర్మాణ మరియు సమాచార శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శంషాబాద్ ఎయిర్పోర్టులో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య ,మువ్వా విజయబాబు ,పిడమర్తి రవి రఘునాద్ యాదవ్ మరియు సామినేని చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# 29.5 కోట్లతో లక్ష్మీ నగర్ అభివృద్ధి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం**
**40 సంవత్సరాలు గ్యారెంటీగా లక్ష్మీ నగర్ ప్రాంతంలో 40 ఫీట్లతో రోడ్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లిమేదర్ బస్తి , ఉల్లిగడ్డ బజార్, అబ్దుల్ కలాం స్టాచ్యూ, కళ్యాణ్ నగర్, లక్ష్మీ నగర్, వెంకటేశ్వర సైకిల్ టెక్స్, లో టి యు ఎఫ్ఐడిసి నిధుల తో జరుగుతున్న 29.5 కోట్లతో యు జి డి, సెంట్రల్ లైటింగ్, అండర్ గ్రౌండ్ డ్రైనే, రోడ్స్, పనులను పరిశీలించారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ లిగత ప్రభుత్వం లక్ష్మీ నగర్ ప్రాంతానికి బొందల గడ్డగా మార్చిన విషయం వ్యాపారస్తులకు ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మడమ తిప్పకుండా లక్ష్మీ నగర్ వ్యాపారస్తుల సహకారంతో అభివృద్ధి అభివృద్ధి చేస్తున్నాం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ లక్ష్మీ నగర్ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు, లైటింగ్, వాటర్ లైన్, జరుగుతున్న పనుల వల్ల కొంత ఇబ్బంది పడ్డ పూర్తిస్థాయిలో రాబోయే తరాల భవిష్యత్తు కోసం ఆలోచించి 30 నుండి 40 సంవత్సరాల వరకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు నడవడం జరుగుతుందిఈ యొక్క లక్ష్మీ నగర్ ను ఇంకా అద్భుతంగా చేసే విధంగా దృష్టిలో పెట్టుకొని ఈరోజు లక్ష్మీ నగర్ ప్రాంత వ్యాపారస్తుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందిసుమారుగా 6 నుంచి 7 నెలల పనులు మొదలై తర్వాత అన్ని ప్రాంతాలలో రోడ్లు డ్రైనేజీ విషయంలో పర్యటిస్తూ చిన్న పైపునుండి మొదలు పెట్టుకున్నట్లయితే పెద్ద స్థాయిలో ఉన్న పనులను కూడా భవిష్యత్ తరాల కోసం ఆలోచనతో ముందుకు వెళ్తున్నాంగత ప్రభుత్వం నిర్లక్ష్యం వలననే రామగుండం నియోజకవర్గం మరియు అందులో భాగంగా లక్ష్మీ నగర్ ప్రాంతంలో అభివృద్ధి వెనుక పడడం కారణం గత పాలకుల నిర్లక్ష్యం అనేసి ప్రజలు అధికారులు చెప్తా ఉన్నారు

ఎన్నడు లేనివిధంగా ఎక్కడ లేని విధంగా పకడ్బందీగా పనులు జరుగుతున్నాయి దయచేసి లక్ష్మీ నగర్ ప్రాంత ప్రజలు మరియు రామగుండం నియోజకవర్గం ప్రజలు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు కూడా జరిగే అభివృద్ధి కార్యక్రమాలను సహకరించి ఈ రాష్ట్రంలో రామగుండం నియోజకవర్గానికి ముందు భాగంలో ఉండే విధంగా చేసుకొని బాధ్యత మన అందరి పైన ఉందని తెలియజేశారు

రోడ్లను లక్ష్మీ నగర్ ప్రాంతంలో ఉన్నటువంటి వ్యాపారస్తులు ఎవరైనా కానీ ఇతర పనుల కోసం రోడ్లను పగలగొట్టే ప్రయత్నం చేస్తే మున్సిపల్ అధికారులు ఐదు లక్షల రూపాయలు జరిమానా వేస్తారు ఈ రోడ్లను కాపాడుకునే బాధ్యత మీ అందరి పైన ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ తిప్పారపు శ్రీనివాస్ చింతల రాజిరెడ్డి వెంకటేశ్వర్లు జీ రమేష్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి..

**సెల్ఫ్ సెంటర్ల పట్ల విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి..**
**ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే పేద విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ రవాణా సౌకర్యం..**
**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఐఈఓకి వినతి..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)**

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కార్యదర్శి ఇటికల రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పరీక్ష కేంద్రాల వద్ద ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసే సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈనెల 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి సుమారు వేలాదిమంది విద్యార్థులు హాజరవుతున్నారని, పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు . పరీక్షా కేంద్రంల వద్ద సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేయాలి అన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంనిదే అన్నారు.
ఒక్కొక్క పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ ఎం లును మరియు పరీక్ష హాల్ ,వద్ద మంచినీటి సౌకర్యం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు మరుగుదొడ్లు మూత్రశాలలు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



నోట్:-ఇంటర్ విద్యార్థుల పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఏమైనా ఇబ్బందులు ఎదురైనా వాళ్లను పరీక్ష కేంద్రాలకు చేర్చే విధంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి గా వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని ఏమైనా ఇబ్బందులు ఎదురైన వారికి ఏఐఎస్ఎఫ్ గా రవాణా సౌకర్యం కల్పించడానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి విద్యార్థులకు అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం రవాణా సౌకర్యం కావాల్సిన విద్యార్థులు సంప్రదించాల్సిన నెంబర్లు 8106146993,9666680674,కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగుల మేర శివ నాయక్ వంశీ గోపి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు...

# ఇంటర్ పరీక్షలు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమక్షంలో జరిగేనా?



**మద్నూర్ / మార్చ్ 04 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మెనూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో ఇంటర్ పరీక్ష కేంద్రాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ రెండు పరీక్ష కేంద్రాలలో ఇన్విజలేటర్ గా ప్రభుత్వ జూనియర్ కళాశాల రెగ్యులర్ లెక్చరర్లు లేదా ప్రభుత్వ సెకండ్రి (ఎజిటి) ఉపాధ్యాయుల సమక్షంలో బోర్డు పరీక్షలు నిర్వహించాలి . ఈ రెండు సెంటర్లలో గతంలో తాత్కాలికంగా పాఠాలు చెప్పే ( గెస్ట్ ఫ్యాకల్టీ ) ఉపాధ్యాయుల ద్వారా బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇప్పుడు కూడా రేపటి నుండి ప్రారంభం అయ్యే పరీక్షలకు ప్రభుత్వ ఉపాధ్యాయుల ద్వారా ఇన్విజలేటర్ గా వారి యొక్క కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయుల ద్వారా పరీక్షలు నిర్వహించుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతుంది . బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగుల సమక్షంలో పరీక్షలు ప్రశాంతం వాతావరణం నిర్వహించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయుల ద్వారా ఇంటర్ పరీక్షలు నిర్వహించడం మూలంగా పరీక్ష కేంద్రాలలో అధిక శాతం చూచి రాత (మాస్ కాపింగ్ ) అలవాటు పడి విద్యార్థులు ఉన్నటువంటి పాఠ్య పుస్తక జ్ఞానం పై దృష్టి పెట్టకుండా ఈజీ మేతడ్ ద్వారా పరీక్షలు పాస్ కావాలని చూడటం జరుగుతుంది. చూచి రాతకు అలవాటు పడ్డ వారు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం లో పూర్తి స్థాయిగా విఫలం కావడం జరుగుతుంది. కావున విద్యార్థులకు చూచి రాత నుండి విముక్తి కల్పించి స్వయంగా వారి యొక్క కృషి పట్టుదల, శ్రమ తో అభ్యసించి మంచి జ్ఞానం సాధించి ప్రభుత్వ ఉద్యోగాలలో తమ యొక్క నైపుణ్యం తో విజయాలు సాధించే విధంగా తీర్చిదిద్దే అలవాటు ప్రభుత్వ లెక్చలర్లు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని పలువురు తమ యొక్క మనోభావాలను తెలియజేయడం జరుగుతుంది. కామారెడ్డి జిల్లా ఇంటర్ బోర్డు నోడల్ అధికారి షేక్ సలాం ను వివరణ కోరగా ఇంటర్ పరీక్షలు కేవలం ఎజీటి ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించుకునే విధంగా ఆయా జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ లకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. మద్నూర్ మండల విద్య అధికారి రాములు నాయక్ కు వివరణ కోరగా మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వారు 3 ముగ్గురు ఎజీటి (మహిళల) ఉపాధ్యాయులు కావాలని కోరగా ముగ్గురు మహిళల ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్ గా నియమించడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం ఈ రెండు కాలేజీలలో అధిక శాతం విద్యార్థులు ఫెయిల్ అయినా విషయం పాఠకులకు తెలిసిన విషయం. విద్యార్థులు ఫెయిల్ కావడానికి బాధ్యతలు ఎవరు? విద్యార్థుల యొక్క ఉజ్వల భవిష్యత్తు చీకటి గగనతలంలో కొట్టుకోపోవడం జరుగుతుంది. విద్యార్థులు చూచి రాత చీకటి కందం నుండి పుస్తక జ్ఞానంతో విద్యార్థుల యొక్క భవిష్యత్తు ప్రకాశంతంగా మెరిసే విధంగా తీర్చిదిద్దాలని మండల వాసులు కోర్తున్నారు.

# ఎండుతున్న పంటలకు సీతారామ ప్రాజెక్ట్ భరోసా..

**సీతారామ ప్రాజెక్ట్ మూడు లిఫ్ట్ ల ద్వారా గోదావరి జలాలు..**
**అన్నపురెడ్డి మండలంలో గోదావరి జలాలకు రైతులు పూజలు..**
**గోదావరి నుంచి వంద కిలో మీటర్ల దూరంలో రాజీవ్ కెనాల్ కు చేరనున్న గోదావరి జలాలు..**
**రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు గోదావరి జలాలు..**
**నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కు గోదావరి జలాలు..**
**మంత్రి తుమ్మల సీఎం రేవంత్ పై రైతాంగం ప్రశంసలు..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)**

చేతికందే పంటలు ఎండి పోకుండా సాగు నీటికి భరోసా గా నిలిచింది సీతారామ ప్రాజెక్ట్.ఓ పక్క నాగార్జున సాగర్ ఆయకట్టు కు సాగు నీటి ఎద్దడి లేకుండా మరో పక్క దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ పరుగులు పెడుతుంది.
గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయాలనే మంత్రి తుమ్మల సంకల్పం నెరవేరే శుభ సందర్భం. సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ మోటార్లు ఆన్ అవ్వడంతో రాజీవ్ కెనాల్ లో గోదారమ్మ పరవళ్ల తో వైరా రిజర్వాయర్ కు, అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గోదావరి జలాలు చేరే వేళ రైతాంగం గోదారమ్మ కు పూజలు చేస్తూ.. మంత్రి తుమ్మల పై ప్రశంసలు కురిపిస్తున్నారు ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగం.

.దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ గోదారమ్మ పరుగులు పెడుతుంది.ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్య శ్యామలం చేయాలనే మంత్రి తుమ్మల చిరకాల స్వప్నం సాకారం అయిన సందర్భం. సీతారామ ప్రాజెక్ట్ మూడు పంప్ హౌస్ లిఫ్ట్ లు ఆన్ చేయాలని మంత్రి తుమ్మల ఆదేశాల తో అశ్వాపురం మండలం బీ.జీ కొత్తూరు వద్ద మొదటి పంప్
హౌస్ లిఫ్ట్ మోటార్ ఆన్ చేయగా అక్కడ నుంచి గోదావరి జలాలు ముల్కలపల్లి మండలం పూసుగూడెం రెండో లిఫ్ట్ కు అక్కడ నుంచి కమలాపురం మూడో లిఫ్ట్ కు చేరతాయి.మూడు లిఫ్ట్ లను మంత్రి తుమ్మల క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.





రాజీవ్ కెనాల్ తో సాగర్ ఆయకట్టు స్థిరీకరణ..

ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు
కింద వైరా మధిర సత్తుపల్లి నియోజక వర్గాల్లో ఆయకట్టు ఉంది.సాగర్ నుంచి నీటి ఎద్దడి ఉంటే పంటలు ఎండి పోకుండా సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం రాజీవ్ కెనాల్ కు మంత్రి తుమ్మల రూపకల్పన చేసారు.అశ్వాపురం బీ.జీ కొత్తూరు వద్ద మొదటి పంప్ హౌస్ లిఫ్ట్ నుంచి 1500 క్యూసెక్కుల నీరు వంద కిలో మీటర్లు దూరంలో ఉన్న రాజీవ్ కెనాల్ చేరుతుంది.మూడు లిఫ్ట్ లు ఎత్తి పోసిన గోదావరి నీళ్ళు ఏన్కూర్ వద్ద సాగర్ కెనాల్ కు చేరతాయి.రాజీవ్ కెనాల్ గా నామకరణం చేసిన ఈ కెనాల్ లో గోదారమ్మ పరుగులు తీస్తూ వైరా రిజర్వాయర్ కు చేరతాయి.అక్కడ నుంచి సాగర్ ఆయకట్టు కు గ్రావిటీ కెనాల్స్ ద్వారా సాగు నీరు పంట పొలాలు చేరతాయి.లక్షా 30 వేల ఎకరాల్లో ఆయకట్టు కు నీటి ఎద్దడి లేకుండా సీతారామ ప్రాజెక్ట్ భరోసా గా నిలిచింది.



కృష్ణా బేసిన్ గోదావరి బేసిన్ అనుసంధానం గా గోదారమ్మ కృష్ణమ్మ నదుల అనుసంధానం గా రాజీవ్ కెనాల్ మారింది. గోదావరి నీళ్ళు వైరా రిజర్వాయర్ కు చేరేలా కెనాల్ కు రూపకల్పన చేసి పట్టుదల గా పూర్తి చేసిన మంత్రి తుమ్మల అపర భగీరథుడు లా చరిత్రలో నిలిచారని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గోదారమ్మ కు చంద్రుగొండ, ముల్కలపల్లి అన్నపురెడ్డి పల్లి రైతాంగం పూజలు..

దశాబ్దాలుగా సాగు నీటి కోసం గిరిజన రైతాంగం ఎదురు చూపులు.వర్షాధారంగా పంటలు సాగు చేసే వారు.ఇన్నాళ్ళ కష్టాలు దూరం చేస్తూ చంద్రుగొండ అన్నపురెడ్డి పల్లి మండలం సాగు నీటి కలను సాకారం చేస్తూ సీతారామ కాలువల్లో నీళ్ళు చూసిన రైతాంగం వెలకట్ట లేని సంతోషంలో ఉన్నారు. పంటలు ఎండి పోయే దశలో గోదారమ్మ మా పంటలను తల్లిలా కాపాడటానికి కాలువల్లో పరవళ్ళు తొక్కుతుందనీ రైతులు సంబరాలు చేస్తూ గోదారమ్మ కు పూజలు చేసారు.గిరిజన రైతాంగం తలరాత మార్చేలా సీతారామ ప్రాజెక్ట్ తో మంత్రి తుమ్మల అపర భగీరథుడు లా చరిత్రలో నిలిచారని హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు

## మార్చ్ 6 న జరిగే కలక్టరేట్ దర్నాలో ఐఓసిఎల్ కంట్రాక్టు కార్మికులు ,ట్రాన్స్ పోర్ట్ కార్మికులు పాల్గొనాలి



సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం రామాచారి.

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
తెలంగాణ రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీవోలు సవరించి వేతనాలు పెంపుదల చేయాలని సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఒకటి నుండి 7 వరకు కనీస వేతనాల క్యాంపెయిన్ నిర్వహించాలని నిర్ణయించింది అందులో భాగంగా ఈరోజు కుందన పల్లి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎం రామా చారి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంపుదల చేయలేదని, సిఐటియు మరియు ఇతర కార్మిక సంఘాల ఒత్తిడితో అప్పటి ప్రభుత్వం 2,021 లో ఐదు జీవోలు 21,22,23,24,25 కనీస వేతనం రూ 18019/ లతో ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ పారిశ్రామికవేత్తల ఒత్తిడికి తలొగ్గి జీవోలు విడుదల చేయలేదు . కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కార్మికుల వేతనాలు పెరుగుతాయని ఎంతో ఎదురు చూశారు. కానీ ఎవరి అభిప్రాయాలు పట్టించుకోకుండా 2024 జనవరిలో 73 షెడ్యూల్ పరిశ్రమల ,%+ూ% లను అశాస్త్రీయ పద్ధతిలో కనీస వేతనం రూ 11 325/ నిర్ణయిం చి డ్రాఫ్ట్ నోటిఫికేషన్స్ విడుదల చేశారు ఈ ప్రభుత్వం కూడా పరిశ్రమల యజమానులకే అనుకూ లంగా ఉన్నట్లు అర్థమవుతున్నది. డ్రాఫ్ట్ నోటిఫికేషన్స్ సవరించి కనీస వేతనం రూ 26.000/ నిర్ణయించి %+ూ% లు విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ మార్చ్ 6జరిగే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ఆయిల్ సెక్టార్ కాంట్రాక్ట్ కార్మికులు ట్రాన్స్పోర్ట్ కార్మికులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి గ్.సంపత్, డి.మారుతి పాల్గొన్నారు

## శ్రీపాదరావు స్మారక అవార్డు అందుకున్న కనకం రమణయ్య




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వారు ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ స్పీకర్ కవి సాహితీవేత్త స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 88వ జయంతి వేడుకలను కరీంనగర్ జిల్లా రంగినేని భవన్లో జరిగిన వేడుకలలో గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు గాయకులు సింగరేణి కోల్ ఇండియా స్థాయి కళాకారులు కనకం రమణయ్య ను శ్రీపాదరావు స్మారక అవార్డుతో ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో అతిథులు కుడా చైర్మన్ కో మటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు గుండ్ర కృపాదానం గారి చేతుల మీదుగా ఈ అవార్డును కనకం రమణయ్యకు అందజేశారు.ఎంపిక చేసి అవార్డును అందజేసినందులకు ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు కృపాదానంగారికి కనకం రమణయ్య కృతజ్ఞతలు తెలియజేసినారు.
సింగరేణి అధికారులు ఉద్యోగులు కార్మిక నాయకులు స్థానిక కళాకారులు కనకం కుటుంబ సభ్యులు రమణయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## మల్క గెలుపు పట్ల మున్నూరుకాపు ప్రముఖుల హర్షం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)**



టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రముఖ విద్యావేత్త మల్క కొమరయ్య ఘన విజయం సాధించడం పట్ల మున్నూరుకాపు ప్రముఖులు హర్షం వ్యక్తంచేశారు.శాసనమండలికి ఆదిలాబాద్-కరీంనగర్-నిజామాబాద్-మెదక్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి జరిగిన ఎన్నికలలో కొమరయ్య గెలుపొందడం పట్ల మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు పారా నాగేశ్వర్ రావు,మారిశెట్టి వెంకటేశ్వరరావు,గుండపనేని నర్సింహారావు, కనిశెట్టి నర్సయ్య,మేకల భిక్షమయ్య,కేదాసు నర్సయ్య, తాళ్లూరి హనుమంతరావు తదితరులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.మున్నూరుకాపు ముద్దుబిడ్డ కొమరయ్య విద్యా సంస్థలు నెలకొల్పి 30 ఏండ్లుగా ఎంతోమందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దారని వారు కొనియాడారు.ఆయన గెలుపు కోసం కృషి చేసిన ప్రముఖులు, బంధుమిత్రులు,ఓట్లేసిన ఉపాధ్యాయులకు వారు ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్సీగా విజయం సాధించిన కొమరయ్యకు మున్నూరుకాపు ప్రముఖులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు, రాజకీయాలలో మరింత ఉన్నతంగా ఎదగాలని మనస్సారా ఆకాంక్షించారు.

# రాజకీయాల కంటే వ్యక్తిత్వమే గొప్పదని నిరూపించిన ఆదర్శవ్యక్తి రాం రెడ్డి వెంకట్ రెడ్డి ..

## రాం రెడ్డి వెంకట్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)

రాజకీయాల కంటే వ్యక్తిత్వ విలువలు ను గౌరవించే వ్యక్తి, నిక్కచ్చితమైన రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం, నేటి రాజకీయాలకుదివంగత నేత రాం రెడ్డి వెంకట్ రెడ్డి ఆదర్శ వ్యక్తి అని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్ లో దివంగత నేత మాజీ మంత్రిరా%శీ% రెడ్డి వెంకట్ రెడ్డి 9వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పీటిసి మేకల మల్లిబాబు యాదవ్ తో పాటు పలువురు నేతలు వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాడు రాజకీయాలు ఎంతో కల్మషం అయినప్పటికీ రాజకీయాలు శాశ్వతం కాదు వ్యక్తిత్వ విలువలే ప్రధానమని నిరూపించడం వలన ఇప్పటికీ ప్రతి తండాలో ప్రతి హరిజనవాడలో, ప్రతి గుండెలో చిరస్థాయిగా రాంరెడ్డి వెంకట్ రెడ్డి నిలిచిపోయారని, తెలిపారు.



కన్నతల్లికి కష్టమొచ్చినా ఓర్చుకుంటాను గాని కార్యకర్తలకు కష్టం వస్తే సహించను అనేవారని, మాటలతో కాకుండా చేతలతో, ఎన్ని కష్టాలు ఎదురైనా పార్టీ కార్యకర్తలను, వెన్నంటి కాపాడుకున్న మహా వ్యక్తి అని, తన జీవితకాలంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని వీడిపోని గుండె ధైర్యం గల వ్యక్తి రాంరెడ్డి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, నాయకులు తోటకూరి శివయ్య, నల్లమోతు లక్ష్మయ్య గుజ్జర్లపూడి రాంబాబు, రా%శీ% రెడ్డి జగన్నాథ్ రెడ్డి, ధరావత్ అనురాధ,కోటి, దొడ్డ వేణు, బట్టు నాగ బానోతు లాల, సిరిపురపు రవి, వీరస్వామి, మాలోత్ ప్రేమ్ కుమార్ పందుల రామ్మూర్తి మరియు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం మార్చి 04 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మణుగూరు ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో కలియ తిరుగుతూ జనరల్ వార్డు, ఇన్ పేషెంట్ వార్డ్, ల్యాబ్, స్కానింగ్, డయాలసిస్ యూనిట్ లను పరిశీలించి రోగులతో మాట్లాడారు. రోగులతో మాట్లాడుతూ వైద్య సరిగ్గా అందుతున్నాయా, మందులు ఇస్తున్నారా, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, ఎన్ని రోజుల నుండి ఆసుపత్రిలో ఉంటున్నారు లాంటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి పేదవారు వస్తారని, వారికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని, వీటిని ప్రజలు ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా అవగాహన కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గైనకాలజిస్ట్ డాక్టర్ అజంతా తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పోషక ఆహార గురించి అవగాహన కల్పించాలన్నారు.ఆసుపత్రిలో రానున్న వర్షాకాలంలో స్లాబ్ లీకేజ్ లేకుండా చేయవలసిన మరమత్తుల వివరాలను నివేదికలు సమర్పించాలని ఆసుపత్రి సూపర్డెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో బ్లడ్ స్టోరేజ్ ని అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో డయాలసిస్ కోసం వచ్చే రోగులు అందరికీ సేవలు అందించాలని, డయాలసిస్ సేవల కోసం వచ్చే వారిని నిరీక్షించకుండా త్వరితగతిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో ఆస్పత్రికి కావలసిన వసతులు మరియు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్త పరీక్ష కేంద్రం స్కానింగ్ కేంద్రంలో కావలసిన యంత్ర పరికరాల కోసం నివేదికలు సమర్పించాలని, వాటిని త్వరలోనే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ పరిస్థితిలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపర్డెంట్ సునీల్, ఆర్ఎంవో గౌరీ ప్రసాద్, డ్యూటీ డాక్టర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలి..అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## వైరా మండలంలో క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి వైరా 4 (అక్షరంన్యూస్)

వేసవిలో వడ గాల్పుల పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ఉపాధి హామీ కార్మికులకు సూచించారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో ఉపాధి హామీ కూలీలను కలిసి ముచ్చటించారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న సేవలు, ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మార్పులు, తదితర అంశాలను అదనపు కలెక్టర్ వివరించారు.

ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పని వేళలో మార్పులు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు.ఉపాధి హామీ పని ప్రదేశాల మధ్య చల్లని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని



అన్నారు. వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను పాటించాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం మార్చి 04 (అక్షరంన్యూస్)

నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకోవాలని సూచించారు.జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 9255 మంది విద్యార్థులు మరియు రెండవ సంవత్సరంలో 10003 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాల లో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, ఈ సంవత్సరం కొత్తగా ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల కొత్తగూడెంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు గాను చీఫ్ సూపర్డెంట్ అధికారులు 36 మంది అడిషనల్ చీఫ్ సూపర్డెంట్లు 13 మంది, డిపార్ట్మెంట్ అధికారులు 36 మంది, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, కస్టోడియన్ అధికారులు 5 గురు, ఇన్విజిలేటర్లు 550 మంది మరియు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు వైద్య సహాయం అందించడానికి గాను 72 మంది ఏఎన్ఎం లను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# స్వయం సహాయక సంఘాల ద్వారా పెట్రోల్ బంకుల నిర్వహణ

## మారుమూల గ్రామాలలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందాలి గ్రామాల్లో ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలి సదరం శిబిరాల్లో అన్ని సదుపాయాలు కల్పించాలి పెండింగ్ ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం మార్చి 04 (అక్షరంన్యూస్)

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లాలోని ఆర్డీవోలు, జడ్పీ సీఈవో, తాహశీల్దార్లు, నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏటీఎం లతో స్వయం సహాయక బృందాల ద్వారా పెట్రోల్ బంకు నిర్వహణ, యు డిఐడి సదరం, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, వేసవి ముందస్తు జాగ్రత్తలు , పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిశీలన త్రాగునీటి సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని మరియు వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మహిళలు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ పెట్రోల్ బంక్ స్థాపన కొరకు జిల్లాలో రహదారి పక్కన 10 కుంటల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించవలసిందిగా అధికారులను ఆదేశించారు. సదరం శిబిరాలలో వైకల్య నిర్ధారణ కోసం వచ్చేవారికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సదరం సేవలను సులభతరం చేస్తూ ఇటీవల కొత్తగా యూనిక్ డిజేబులిటీ ఐడి ( యుడిఐడి ) పోర్టల్ ప్రవేశపెట్టిన నేపథ్యంలో సదరం సర్టిఫికెట్ల కోసం ఇకనుండి యుడిఐడి పోర్టల్ ద్వారానే దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తుదారులు సదరం శిబిరానికి ఎప్పుడు హాజరు కావాలనేది ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుందని ఆయన తెలిపారు. దరఖాస్తు సమయంలో అక్షర దోషాలు, ఇతర తప్పులు కు ఆస్కారం లేకుండా మీసేవ నిర్వాహకులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు ఐదు రకాల కేటగిరీల దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని కొత్తగా రూపొందించిన యుడిఐడి పోర్టల్ లో 21 రకాల కేటగిరీలను చేర్చారని కలెక్టర్ వెల్లడించారు. సదరం సర్టిఫికెట్లను స్మార్ట్ కార్డు రూపంలో పోస్టల్ శాఖ ద్వారా ఇంటికి పంపిస్తారని ఆయన తెలిపారు. రానున్న వేసవి కాలంలో ఎండల తీవ్రత మరియు వడగాలను అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున త్రాగునీటి ఎద్దడి రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మారుమూల గ్రామాల్లోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అంతరాయం లేకుండా నీటి సరఫరా అందించాలన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించేలా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి నివేదికలను త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను కూల్చి వేసవి సెలవులు నాటికి పనులు ప్రారంభించి సెలవులు అనంతరం పాఠశాలల ప్రారంభం నాటికి నూతన భవనాలను నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో సీడ్ బ్యాంక్ లను నిర్వహించాలని, విద్యార్థులకు విత్తనాల సేకరణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇప్ప, కరక్కాయ, ముష్టి, సుబాబులు ఏ పాఠశాలలో అధికంగా విత్తనాలను సేకరిస్తారో వారికి ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ధరణి మాడ్యూల్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ దరఖాస్తులు ఏ కారణం తోటి పరిష్కరించలేదో ఈ సమాచారాన్ని పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు, కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, ఆర్ ఎం ఓ రమేష్, మిషన్ భగీరథ ఈఈ లు నళిని, తిరుమలేష్, డిఎల్ పిఓ భద్రాచలం సుధీర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# చలివేంద్రం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం మార్చి 04 (అక్షరంన్యూస్)

వివిధ అవసరాల కోసం తాహశీల్దారు కార్యాలయానికి వచ్చే సందర్శకులకు వేసవి తాపం నుంచి సేద తీరెందుకుగాను మణుగూరు తాహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. మంగళవారం మణుగూరు పర్యటనలో భాగంగా మణుగూరు తాహశీల్దారు కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తాహశీల్దారు కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రమును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో వడగాలలో తీవ్రత అధికంగా ఉంటుందని, వృద్ధులు మరియు పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీసే మోడీ విధానాలు ..

## ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)**




నూతన ఆర్థిక విధానాలు ఫలితంగానే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయి అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం సుందరయ్య భవన్ లో పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు సంస్కరణలను వేగవంతంగా మోడీ ప్రభుత్వం అమలు చేస్తుంది అని, ఈ నూతన సంస్కరణలు ఫలితంగా ప్రజలపై ఆర్థిక భారాలు పెరుగుతాయి అని విమర్శించారు. పెట్రోల్ , డీజిల్, గ్యాస్ , ఇతర వస్తువుల ధరలు విపరీతంగా బిజెపి పాలనలో పెరిగాయి అని విమర్శించారు. భారత దేశంలో మూడవ సారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని, ఇక ప్రజా సమస్యలు పరిష్కారం చెయ్యకుండా నిత్యం మతలగా ఉంటుందని మధ్య చిచ్చు పెట్టే పనిలో వుండటం వల్ల, మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం కావడం ఖాయమని ఆందోళన వ్యక్తం చేశారు. %=నూ% సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్ది రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా %=నూ% ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , %=నూ% ఈ రెండు కవలు పిల్లలు అని, %=నూ% ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే ప్రజా ఆందోళనలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో వున్న ప్రజా సమస్యలపై రాబోయే కాలంలో పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, నాయకులు ఎం ఏ జబ్బర్, ఎస్ నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, ఎస్ కె మీరా సాహెబ్, బోడపట్ల సుదర్శన్, పి.నాగసులోచన, వజేనేపల్లి శ్రీనువాసురావు, ఎస్ కె నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.

# వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న రౌడీషిటర్ నవీన్, మరోవ్యక్తి అరెస్ట్..

### – ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)**



గత కాలంగా నగరంలో పలు నేరాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రంతులకు గురిచేస్తున్న రౌడీ షీటర్ ముద్ధంగుల నవీన్ (29) తో పాటు పాత నేరస్తుడు మంజుల విజయ్ కుమార్ (27) లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఖమ్మం టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. విజబుల్ పోలీసింగ్ లో భాగంగా సోమవారం బిఆర్ఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్ఎస్పీ కాలనీలో ఎస్సై రామారావు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి అనుమానాస్పదంగా పారిపోతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా ద్వారక నగర్ ప్రాంతానికి చెందిన పాత నిందుతులు ముద్ధంగుల నవీన్, మంజుల విజయ్ కుమార్ గా గుర్తించి అరెస్ట్ చేసినట్లు వివరాలు తెలిపారు. గత నెల 9 న ఎన్ఎస్పీ కాలనీలో స్కూటీపై వెళుతున్న వ్యక్తి అపి బెదిరించి బ్యాగ్ లో వున్న 30,000/- రూపాయలు లాక్కొని పారిపోయారని, అదేవిధంగా అదేవిధంగా ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కవిరాజునగర్ లో గత నెల 14వ తేదీ అర్ధరాత్రి మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి కళ్ళల్లో కారం చల్లి బ్యాగు లాక్కొనటానికి ప్రయత్నించగా అతను ప్రతిఘటించడంతో వీరిద్దరూ పారిపోయినారని పోలీసుల విచారణలో నిందుతులు వెల్లడించారని తెలిపారు. ఎవరైనా మోటార్ సైకిల్ మీద బ్యాగులల్లో డబ్బులు తీసుకు వెళ్తున్న వారిని గమనించి వారిని అడ్డగించి డబ్బులు లాక్కోవడానికి ప్రయిత్నిస్తూ ఉంటారని అన్నారు. ఈ కేసులోని మొదటి వ్యక్తి అయినా నవీన్ ఖమ్మంలో గత కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లపై గొడవలు చేస్తూ సెటిల్మెంట్లు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, అలాగే రెండు హత్యయత్నంతో పాటు సుమారుగా 10 కేసులలో నిందుతుడుగా వుండి జైలుకు పోయి బెయిల్ పై వచ్చినట్లు తెలిపారు. ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో రౌడీషీట్ కూడా ఉందని పెర్కొన్నారు. మరో నిందుతుడు మంజుల విజయ్ కుమార్ పై 2021 సంవత్సరంలో ఖమ్మం అర్బన్ పోలీసులలో గంజాయి కేసు కూడా ఉందని తెలిపారు. వీరి నుండి ఒక స్కూటీని సెల్ ఫోన్ స్వాధీనపరచుకోవడం జరిగిందని తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, వాటర్ బాటిళ్లు పంపిణీ

### – వ్యక్తిత్వ వికాస శిక్షణ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి మండలం కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, తాటిపాముల రమేష్.. తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్, పెన్నులు, వాటర్ బాటిళ్లు అందజేసారు. చాక్లెట్లు పంపిణీ చేశారు. అలాగే రానున్న వార్షిక పరీక్షల దృష్ట్యా పరీక్షల భయం, ఒత్తిడిని అధిగమించడం, మెమరీ టెక్నిక్స్, టైమ్ మేనేజ్ మెంట్, పాజిటివ్ థింకింగ్ పై వ్యక్తిత్వవికాస నిపుణులు దేవి లక్ష్మీ నర్సయ్య, మేజిక్ రాజా, జావిద్ పాషా విద్యార్థులకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా తాటిపాముల రమేష్ మాట్లాడుతూ తన పుట్టినరోజును తాను చదివిన పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముంజ రాజు గౌడ్, తాటిపాముల కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమలాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రవినందన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్..

### మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరీక్షలు రాయనున్న విద్యార్థినీ, విద్యార్థులకు బీఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే విజయానికి మూలాధారమని, ప్రశాంతంగా చదివి ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## రైతులను మోసం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం

### సన్నవడ్లకు 500 బోనస్ ఎక్కడ

### ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్టు చరిత్రలో లేదు.

### బీజేపీ జిల్లా నాయకులు పెంటయ్య గుప్తా

**వికారాబాద్, మార్చి 04,అక్షరం న్యూస్ :**



అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు,రైతు కూలీలకు భారీ వరాలు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను నట్టేట ముంచడం జరుగుతుందని, వికారాబాద్మో జిల్లా బీజేపీ సీనియర్ద నాయకులు, టెలికాం అడ్వైజరీ బోర్డు మెంబర్ పెంటయ్య గుప్తా రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట రుణమాఫీ విషయంలో రైతులకు అన్యాయం జరిగిందని,రెండు లక్షల రుణమాఫీ ఇంతవరకు పూర్తి చేయలేదని .అదేవిధంగా రైతు బంధు విషయంలో అన్యాయమే జరిగిందని,ఎన్నికల సమయంలో మమ్మల్ని గెలిపించండి గెలిపిస్తే అన్ని రకాల పంటలకు 500 రూపాయల బోనస్ ఇస్తామని ప్రకటించారు, గెలిచిన తర్వాత అన్ని పంటలకు ఇవ్వకపోగా ప్రత్యేకంగా వరిధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ఈ కాంగ్రెస్ పెద్దలు. ఇప్పుడు మాట మార్చి సన్న వడ్లకు మాత్రమే 500/ బోనస్ ఇస్తామని ప్రకటించడం జరిగింది కానీ అది ప్రకటనలకే పరిమితమైంది .వరి పంట పండించిన ప్రతి రైతుకు కూడా కేంద్ర ప్రభుత్వం. ఇస్తున్న మద్దతు ధర క్వింటాలుకు 2320/-రూ మాత్రమే డబ్బులు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న 500 రూపాయల బోనస్ రాకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. సన్న వడ్లు పండించిన మన రైతులకు కొంతమందికి మాత్రం బోనస్ రావడం జరిగింది . మిగతా రైతులకు ఎందుకు రావడం లేదు. దీనిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతన్నలకు వెంటనే 500 రూపాయల బోనస్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డట్లు చరిత్రలోనే లేదు,కాబట్టి సంబంధిత అధికారులు దీనిపై స్పందించి వెంటనే రైతన్నలకు 500 రూపాయల బోనస్ వచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన తోకల విజయ్ కుమార్

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 04 :**



మండలంలో ని కుర్చపల్లి గ్రామానికి చెందిన తోకల వెంకటయ్య సరోజనల కుమారుడు తోకల విజయ్ కుమార్ ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు, పబ్లిక్ ప్రైవేట్ రంగ బ్యాంకులలో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగంపై రిస్క్ రివార్డ్ కస్టమర్ల ప్రభావం అను అంశంపైన డాక్టర్ కొ రెముల శ్రీనివాస్ కామర్స్ విభాగం ఉస్మానియా విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందటం జరిగింది. విజయ కుమార్ తెలంగాణ విశ్వావి ద్యాలయంలో ఎంకామ్ పూర్తి చేసి నెట్, జెఆర్ఎఫ్. సెట్ అర్హత సాధించాడు. అలాగే అంబేద్కర్ విశ్వవి. ద్యాలయం నుండి ఎంబీఏ పట్టా పొంది సెట్ అర్హత సాధించాడు. ఇప్పుడు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవి ద్యాలయం నుండి అత్యున్నత డాక్టరేట్ని పొందాడు. డాక్టరేట్ పొందిన విజయ కుమార్ ను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

## హుస్నాబాద్ లో బిజెపి శ్రేణుల సంబరాలు...



**హుస్నాబాద్ /సిద్ధిపేట మార్చి 04(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీచర్స్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి డిమాండ్ మాట్లాడుతూ 317 జి ఓ కు వ్యతిరేకంగా బండి సంజయ్ నేతృత్వములో బిజెపి పార్టీ మాత్రమే విరోచ్చితంగా పోరాడినదని రాబోయే భవిష్యత్తు లో కూడ అని వర్గాల సమస్య పరిష్కారం కోసం పోరాటంలో ముందుఉండేది కూడ బిజెపి యేనని రాంగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన పద్మశాలి కులస్తులు

### – కమిటీ హాల్ నిర్మాణానికి రూ. 25లక్షలు మంజూరు



**జఫర్ గడ్, మార్చి04, అక్షరంన్యూస్ :**

జఫర్గడ్ పద్మశాలి సంఘం కమిటీ హాల్ నిర్మాణం కోసం మంగళవారం తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని పద్మశాలి కమిటీ హాల్ నిర్మాణం కోసం కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కమిటీ హాల్ నిర్మాణం కోసం రూ.25 లక్షలు మంజూరు చేశారు. మొదటి దశగా రూ.15 లక్షలు రెండవ దశగా రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరికి పద్మశాలి కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్యతో పాటు పద్మశాలి సంఘం జిల్లా, మండల ప్రతినిధులు, కొంగ యాదగిరి, బైరి వెంకటేశ్వర్లు, కన్న సోమశేఖర్, మామిడాల మధు, బైరి రవి, ఈరభత్తిని విజయ్ కుమార్, పుట్ట సతీష్, కందగట్ల శివ, చిలుక మారి అశోక్, గుర్రపు సతీష్, చెన్నూరి శ్రీకాంత్, బైరి ఆంజనేయులు, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, అనిల్, దుస్సా లక్ష్మణ్, కోమటి దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన సేవలు

### ... త్వరలో ల్యాండ్రీ మిషన్ ఏర్పాటు



**పెద్దపల్లి టౌన్ మార్చి 04 అక్షరం న్యూస్**

జిల్లా కేంద్ర ప్రభుత్వ దవాఖాన ఆవరణలోని మదర్ అండ్ చైల్డ్హెల్త్ కేర్ సెంటర్లో త్వరలోనే మెకనైజ్డ్ లాండ్రీ మిషన్స్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు పెద్దపల్లి డీసీహెచ్ఎస్ కొండ శ్రీధర్ తెలిపారు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా అభివృద్ధి ప్రత్యేక నిధులతో జిల్లా దవాఖానలోని రోగులకు స్వచ్ఛమైన సేవలను అందించడంలో భాగంగా మెకనైజ్డ్? లాండ్రీ మిషన్స్??ను బిగించినట్లు తెలిపారు త్వరలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### నేడు ప్రారంభం



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -04 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలో బుధవారం అనగా మార్చి 5వ తేదీ నుండి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 23 సెంటర్లలో పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, నిర్వహించ నున్నట్లు, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి సంవత్సరం విద్యార్థులు సుమారు 4894, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 5636 మంది,లో మొత్తం 10,530 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ ఆఫీసర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరా, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణకు ఒక జిల్లా పరీక్షల కమిటీ, 4 సెట్టింగ్స్ స్క్వాడ్స్, ఒక ఫ్లేయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసి, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునే విధంగా అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎగుమతులకు ప్రభుత్వం చొరవ చూపడం లేదు..

## రైతుల వ్యధను అర్థం చేసుకోవాలి...నిల్వ, ఎగుమతులు లేకనే తగ్గిన మిర్చి ధర..

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సదస్సులో శాస్త్రవేత్త శరత్ బాబు ఐక్య పోరాటాలకు సిద్ధం కండి..అఖిలపక్ష రైతు సంఘాల నేతలు

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు ముఖ్యంగా మిర్చి ఎగుమతికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని ప్రముఖ – వ్యవసాయ శాస్త్రవేత్త బలేజిపల్లి శరత్ బాబు తెలిపారు. గతేడాది పండించిన మిర్చి పెద్ద మొత్తంలో నిల్వ ఉండడం ప్రపంచ – వ్యాప్తంగా మిర్చి దిగుమతి చేసుకునే దేశాలలో వివిధ రకాల సంక్షోభాలు ఏర్పడడం కారణంగానే మిర్చి ధర గణనీయంగా – పడిపోయిందని ఆయన విశ్లేషించారు.




తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభను పురస్కరించుకుని మంగళవారం మిర్చి –ధర పతనం పరిష్కార మార్గం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జిల్లా అధ్యక్షులు –దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో శరత్ బాబు మాట్లాడుతూ భారతదేశంలో పండించిన వివిధ రకాల మిర్చిని –పలు దేశాలు దిగుమతి చేసుకునేవి. ఈ ఏడాది దిగుమతుల విషయంలో ఆయా దేశాల స్థానిక పరిస్థితులు అన్నింటికి మించి –అమెరికాలో ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కారణమవుతున్నాయన్నారు. భారతదేశ ప్రధాని ట్రంప్ తో సమావేశమైనప్పుడు –ఎగుమతుల విషయంపై చొరవ చూపాల్సిందని శరతా బాబు అభిప్రాయపడ్డారు. భారతదేశం దిగుమతి సుంకాన్ని పెంచిందన్న కారణంతో కొన్ని దేశాలకు ఎగుమతులు నిలిచిపోయాయని ఆయన తెలిపారు. భారతదేశంలో పండించే కొన్ని మిర్చి రకాలకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందన్నారు. ఈ ఏడాది తామరపురుగు, ఇతరత్రా కారణాలతో దిగుబడి గణనీయంగా – తగ్గిందన్నారు. వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరలు, వ్యవసాయ రంగ పరిరక్షణ బలమైన రైతాంగ ఉద్యమాలు సమిష్టి కార్యాచరణ అవసరమని శరత్బాబు అభిప్రాయపడ్డారు. రైతులే ఎగుమతి చేసుకుంటే దళారీ వ్యవస్థతో ఇబ్బంది ఉండదన్నారు. – ఎఫ్పివోలుగా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మార్కెట్ను నిరంతరం అధ్యయనం చేయాలని, రైతులకు రైతు – సంఘాల నేతలకు సూచించారు. దేశంలో వ్యవసాయ రంగ పరిశోధనలు అనుకున్న స్థాయిలో రైతులకు ఉపయోగపడడం లేదని –దిగుబడులు, నాణ్యత పెంచే విషయంలో సరైన సూచనలు అందడం లేదన్నారు. వ్యవసాయానికి సంబంధించిన చట్టాలను సరైన –రీతిలో గౌరవించడం లేదని శరతాబాబు



తెలిపారు. జీవ వైవిధ్య పంటలపై మరిన్ని పరిశోధనలు సాగాలని, ఆ పరిశోధనలు –రైతాంగానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. మిర్చి పంటకు భవిష్యత్తు ఉందని ఎగుమతి అవకాశాలు తప్పక లభిస్తాయని –శరత్బాబు స్పష్టం చేశారు. వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధర నిర్ణయం విషయంలో మరింత పురోగతి రావాలని కేంద్ర మంత్రి మిర్చి ధర రూ. 11781 కొనుగోలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదమన్నారు.ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం ..ఐక్య పోరాటాలతోనే వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతు సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు. మోడీ –సర్కార్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ వస్తున్నదని రైతుల గురించి పట్టించుకునే స్థితిలో లేదన్నారు. దేశంలోనే మిర్చి ఉత్పత్తిలో తెలంగాణ రెండవ స్థానంలో ఉందని ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతులకు పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని –తెలిపారు. ప్రభుత్వం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని నాఫెడ్ ద్వారా క్వింటా రూ. 25వేలు చొప్పున మిర్చిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సదస్సులో మార్కెఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు వేదికపైకి అతిథులను ఆహ్వానించగా రాష్ట్ర రైతు సంఘం –అధ్యక్షులు బాగం హేమంతరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్సి తాతా మధు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు –నల్లమల వెంకటేశ్వరరావు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు పోతినేని సుదర్శన్రావు, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు గుర్రం అచ్చయ్య, మాజీ శాసన సభ్యురాలు బానోత్ చంద్రావతి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు. కొండపర్తి గోవిందరావు వందన సమర్పణ చేశారు.

## 25 డివిజన్లో 3 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో సిసి రోడ్ల పనులు పరిశీలించిన: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం లిశాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లో ప్రజలను కలిసి వారి యొక్క కష్టసుఖాలు తెలుసుకొని మౌలిక సదుపాయాలతో పాటు ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టిస్తానని సుమారు లి3 కోట్ల రూపాయలతోలి టి యు ఐ డి సి నిధులతో సిసి రోడ్లు డివిజన్లో ప్రారంభించామని ఇంకా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు మిగిలిన సిసి రోడ్లు పూర్తి చేస్తామని బృందావన్ కాలనీ ఫైర్ స్టేషన్ పక్కన ఉన్న గుడిసెలు చంద్రబాబు కాలనీ సాయి నగర్ ఆర్టీసీ కాలనీ ప్రజలకు హామీ ఇచ్చినారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలతో కలిసి పాఠశాలను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పూర్వ 45వ డివిజన్ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి సాంబమూర్తి లి కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

## ఎల్ ఆర్ ఎస్ ఫీస్ కి 25శాతం రాయితీ...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)**



వైరా మున్సిపల్ పరిధిలోని ప్లాట్స్ కి 2020 సంవత్సరం లో ఆన్లైన్ ద్వారా వెయ్యి రూపాయల ఫీస్ చెల్లించి ఎల్ ఆర్ ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి,31 మార్చ్ 2025 లోపు మొత్తం ఫీస్ చెల్లించే వారికి ఫీస్ లో 25శాతం తగ్గింపు లభిస్తుందని కమిషనర్ చింతా వేణు తెలిపారు.దరఖాస్తు దారులకు ఆటోమేటిక్ గా ఫీస్ వెళ్ళేవిధం గా ఏర్పాటు చేసారు...ఫీస్ చెల్లించిన దరఖాస్తులకు 10 రోజుల్లో పరిశీలన చేసి ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్ పంపిస్తారు.ఒక వేళ ఫీస్ చెల్లించిన వారి దరఖాస్తు తిరస్కరణకు గురి అయితే 10శాతం నిర్వహణ చార్జీలు మినహాయించుకొని మిగతా ఫీస్ ను రిటర్న్ చేస్తారు.

## తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ అధ్యక్షతన నాలుగవ బోర్డు సమావేశం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి నాలుగవ సమావేశం మంగళవారం కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలోని ఛైర్మన్ చాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ బి. జనక్ ప్రసాద్ అధ్యక్షత వహించారు.సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని అన్ని షెడ్యూల్ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాల సవరణపై చర్చ జరిగింది. కార్మికులు మరియు యజమాన్య ప్రతినిధులు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ప్రధాన సభ్యులు: కనీస వేతన కార్యదర్శి: శ్యామ్ సుందర్ జాజు, కార్మిక ప్రతినిధులు: ఎస్. నరసింహా రెడ్డి, పిచ్చి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ యూసుఫ్, రాజు ముదిరాజ్ యజమాన్య ప్రతినిధులు: మీళా జయదేవ్, నర్ర రవి కుమార్, బాసాని చంద్రప్రకాశ్, ప్రొఫెసర్ రవి, ప్రొఫెసర్ వాసంతి పాల్గొన్నారు . కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపడేలా వేతన సవరణ అవసరమని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించాక, రెండు వర్గాల మధ్య ఓ అంగీకారానికి చేరుకున్నారు. వివిధ రంగాల్లో పనిచేసే కార్మికులకు సముచిత వేతనం అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మండలి తీర్మానం చేసింది . సిఫారసులను తక్షణమే పరిశీలించి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు . అలాగే సవరిస్తున్న వేతన వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా వేలాది కార్మికులకు లబ్ధి చేకూర్చేలా ఉంటుందని . ఇది కార్మికుల ఆర్థిక భద్రతను, సామాజిక సంక్షేమాన్ని మరింత బలోపేతం చేస్తుందని రాబోయే అతి కొద్ది కాలంలో ఇది జరగనుందని తెలిపారు .


## హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పై మంత్రి ప్రత్యేక ఫోకస్

### –ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళండి. –సంక్షేమ పథకాలు అందని వారి వివరాలు సేకరించండి.



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 04(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ నియోజకవర్గానికి శాసన సభ్యుడిగా గెలిచిన తరువాత మంత్రి పొన్నం ప్రభాకర్ తనదైన మార్కు చూపుతున్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుండగా అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఒక రోజు మొత్తం మండలాల వారీగా ప్రత్యేక సమయాన్ని కేటాయించి వారికి ఉన్న వ్యక్తిగత సమస్యలు ఆయా గ్రామాలు, మండలాల వారీగా ఉన్న సమస్యల పై హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వినతులు స్వీకరించారు. అక్కడే పలు అంశాలతో అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేశారు. మరిన్ని సమస్యల పై పరిష్కారానికి మార్గాలు చూపుతూ తానున్నంటూ భరోసాని చ్చారు. ప్రధానంగా సమస్యల్లో తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని చదువుకున్న యువకులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్య ,వైద్యం,ఉపాధి కల్పన, సాగునీరు అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి రేపు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళా ద్వారా 5 వేల మంది నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించారు. దాంతో పాటు వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపారు. వేసవి కాలం ప్రారంభమైందని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అటు అధికారులకు ఇటు



గ్రామశాఖ అధ్యక్షులకు సూచించారు. గ్రామాల్లో ఉన్న పార్టీ ముఖ్య నేతలకు పలు అంశాల పై సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య అన్న తమ దృష్టికి తీసుకురావాలని తమ కార్యాలయంలో నిరంతరం సిబ్బంది పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని సూచించారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని , గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ వేగంగా జరుగుతుందని త్వరలోనే ఈ ప్రాజెక్టు ల ద్వారా సాగునీరు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు.

## తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన చిన్నారులకు అండగా నిలిచిన వ్యాల్లహరీష్ రెడ్డి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గ 33వ డివిజన్ పరిధిలో నివాసముండే తోటపల్లి రాజ్ కుమార్, స్వప్న దంపతులు ఇటీవల అనారోగ్య కారణంతో మరణించారు. వారి మరణంతో వారి పిల్లలు నలుగురు దిక్కులేని వారయ్యారు. అయితే డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ చిన్నారుల దీనస్థితి చూసి, వారికి ఏదైనా సాయాన్ని అందించాల్సిందిగా వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హరీష్ రెడ్డిని కోరారు. అనాధలుగా మారిన చిన్నారుల దయనీయ పరిస్థితిని చూసి వెంటనే వారికి వీహెచ్చర్ ఫౌండేషన్ ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించాల్సిందిగా హరీష్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులకు ఆదేశించారు, వారి ఆదేశం మేరకు ఫౌండేషన్ సభ్యులు చిన్నారులకు ఆ మొత్తాన్ని అందించారు. అమెరికా నుండి హరీష్ రెడ్డి స్పందిస్తూ తల్లిదండ్రులను కోల్పోయిన ఆ చిన్నారులకు, భవిష్యత్తులో అండగా నిలుస్తామని, భవిష్యత్తులో వారు మంచి విద్యనభ్యసించి ఉన్నత స్థితికి వెళ్లాలని అలాగే వారికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ సహకారం ఎప్పటికి ఉంటుందని తెలిపారు ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతు తల్లిదండ్రుల మరణంతో అనాధలుగా మారిన ఆ చిన్నారుల పరిస్థితి చూసి చలించి ఇంతటి సాయాన్ని అందించిన హరీష్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, 33వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

# 10 న హైదరాబాదులో మరో మిలియన్ మార్చ్...బత్తుల సోమయ్య

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్/మార్చి 4 (అక్షరంన్యూస్)**

దశాబ్దాల కోట్లాదిమంది ప్రజల ఆకాంక్షల మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సకల జనులు పాల్గొని మిలియన్ మార్చ్ తలపెట్టి , సాధించుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో ఉద్యమకారులకు గత దశాబ్ద కాలం నుండి జరుగుతున్న అన్యాయాలపై నిరసనగా ఈనెల 10వ తేదీన హైదరాబాదులో మరో మిలియన్ మార్చ్ ని నిర్వహించనున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రకటించారు.. ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అంటేనే పోరాటాల గడ్డ , తెలంగాణ అంటేనే ప్రత్యేక అసత్వ ప్రతీక , నిజాం కాలంలోనే తెలంగాణ అస్తిత్వ పోరాటం ముల్కీ నాన్ ముల్కీ రూపంలో అంకురించిందని , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తెలంగాణ పౌరుషం తెలంగాణ అస్తిత్వం కు నిదర్శనమని తెలిపారు. ఇలాంటి తెలంగాణ పౌరులు అన్యాయాలు అక్రమాలు వివక్షతను ఏ మాత్రం సహించరని అందుకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వలస పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి , విజయవంతమైందని పేర్కొన్నారు. నీళ్లు నిధులు, విధులు అన్ని దోపిడీకి గురై న తీరు , రైతుల ఆత్మహత్యలు , ఆకలి చావులు , పాలమూరు వలసలు లేని , పసి కందుల విక్రయాలు జరగని ,నిరుద్యోగుల అక్రందనలు వినిపించని , ఓపెన్ కాస్ట్ ల కాష్టాలు కనిపించని , అడవుల అన్యాక్రాంతం ,చెరువుల కబ్జా , వనరుల తరలింపు , లాండ్ , సాండ్ , డ్ర గ్స్ మాఫియా లు లేని , విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే ... మన సామాజిక తెలంగాణ లో మన నీళ్లు ,మన నిధులు, మన విధులు కోసం మే కాకుండా విద్యా ,వైద్యం ,ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే ... మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు వేలాది మంది రక్త తర్పణం చేశారని తెలిపారు. 1969లో తొలి తెలంగాణ ఉద్యమం ఆమరణ నిరాహార దీక్షతో ప్రారంభమైందని ఆనాడు జరిగిన ఉద్యమంలో 369 మంది , మలిదశ ఉద్యమంలో 1, 200 మంది చేసిన త్యాగాల పునాదులపై ఏర్పడ్డ మిగులు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చడం జరిగిందని ఆ విధంగా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఉద్యమాల ఫలితంగా రాష్ట్రాన్ని సామాజిక తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దకుండా భౌతిక తెలంగాణగా మార్చి , అదే బంగారు తెలంగాణగా మభ్యపెడుతూ ఒకనాటి ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే ఒక నియంత వలె అప్రజాస్వామిక విధానాలతో .... గడిల నుండి దొరలు పాలించిన విధంగా ఫామ్ హౌస్ నుండి పాలిస్తూ , ఉద్యమకారులను అణగదొక్కి , ఉద్యమ ద్రోహులను అందలం ఎక్కించిన కెసిఆర్ కు తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. కెసిఆర్ చేసిన తప్పులు తాము చేయమని తమ మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఒకటిన్నర సంవత్సరం గడిచిపోయిన అమలు చేయకపోవడం దారుణం అన్నారు. కెసిఆర్ వలే తాము కూడా మాటల గారడితో మభ్యపెడుతూ పాలన సాగించ వచ్చని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నట్లుగా ఉందని విమర్శించారు. ఇప్పటికే దశాబ్ద కాలం నుండి తెలంగాణ ఉద్యమకారులు , తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు తమ డిమాండ్లు నెరవేరుస్తారని ఎదురుచూస్తూ విసిగిపోయారని , ఇక ఎదురు చూడటం ఉండదని ఇక ఎదురు తిరగడమేనన్నారు. పోలీసులు , తుపాకులు ఎదురొడ్డి , ముందుకు సాగుతూ ... జై తెలంగాణ అంటూ అమరవీరుల స్ఫూర్తితో మొత్తం ఉమ్మడి ఆంధ్ర పదేశ్ పికటిల్లే నినాదాలతో 2011 మార్చి 10న హైదరాబాద్ మహానగరంలోని నెక్లెస్ రోడ్డులో నిర్వహించిన మిలియన్ మార్చ్ తెలంగాణ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయింది అని గుర్తు చేశారు. ఈ మార్చి 10 న మరోసారి మరో మిలీనియం మార్చ్ కు తెలంగాణ అమరవీరుల జాయింట్ యక్షన్ కమిటీ సిద్ధమైందని , ఈ మరో



మిలియన్ మార్చ్ లో తెలంగాణ వాదులంతా రాజకీయాల కతీతంగా అధిక సంఖ్యలో పాల్గొని , కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చేలా చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు గుంటి పుల్లయ్య, తీగల రాములు, అంబాలా రామారావు, తునికి పాటి చారి, వాడితీయ రాజేష్, పాలకుర్తి కృష్ణ ఫకృద్దీన్, మందడి వెంకటేశ్వర్లు, అశోక్ సింగ్, బొల్లికొండ పాపయ్య, ఊళ్ళో జు వెంకన్న,కుర్రి ముత్తయ్య, రామాం జనేయులు, కుక్క సత్యం, లక్ష్మి కాంతమ్మ, ఉల్లింగ పద్మ, నేలపట్ల వీరబాబు, రామస్వామి అంజయ్య, విజయ్ కుమార్, ఉపేందర్, గురవయ్య, పుల్లయ్య, బిక్షం, తదితరులు పాల్గొన్నారు,



## ఎల్.ఆర్.ఎస్. ఫీజులపై మినహాయింపు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 04, అక్షరం న్యూస్.**
లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఫీజులపై ప్రభుత్వం 25% మినహాయింపు కల్పిస్తున్నట్లు కమిషనర్ మమ్మద్ నియాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీం పరిధిలో మార్చు 31 లోపు ఫీజులు చెల్లించి తమ ఆస్తులను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని నిర్ణీత గడువు లోపు ఫీజులు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను తమ ప్రకటన లో కోరారు.

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని పర్యటన



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),మార్చి4, అక్షరం న్యూస్.**
జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని శ్రీమతి కాళిందినీ దేవి మంగళ వారం రోజు సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో పర్యటించి ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనుల తో పాటు నర్సరీ పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న చోట ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం రోడ్డు నిర్మాణ పనులు చేయాలని, సూచించారు. అనంతరం సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయ దుకాణ సముదాయం లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. తినుబండారాలను శుభ్రంగా, రుచికరంగా తయారు చేయాలని సూచించారు. ఎం.పీ.డీ.వో దివ్య దర్శనం, ఏ.పీ.వో. మల్లేశ్వరి జే.ఈ. రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సాగర్ తదితరులు అధికారిణి వెంట పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ విజయోత్సవ సంబరాలు

## జరుపుకున్న బీజేపీ శ్రేణులు





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి - 04(అక్షరం న్యూస్ )**
కరీంనగర్–ఆదిలాబాద్–మెదక్–నిజామాబాద్ నియోజకవర్గానికి చెందిన టీచర్ ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య గెలపొందడం తో ముస్తాబాద్ మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు అంజగౌడ్ ఆధ్వర్యంలో బీజేపి శ్రేణుల తో కలసి స్థానిక వివేకానంద విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందనడానికి ఈ ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు.మల్క కొమురయ్య గెలుపు బీజేపీకి రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని అభిప్రాయపడ్డారు తెలంగాణలో బీజేపీ బలపడుతున్న సంకేతాలు ఈ ఎన్నికల ద్వారా స్పష్టమయ్యాయని పార్టీ నేతలు పేర్కొన్నారు టీచర్ల మద్దతు, పార్టీ ప్రచారం, ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి వంటి అంశాలు బీజేపీ కి అనుకూలంగా మారాయి అని .అన్నారు.ఈ విజయానికి సహకరించిన టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లకు, విజయానికి కృషిచేసిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు మెరుగు అంజాగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్ మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్ , నాయకులు చీట్నేని శ్రీనివాసరావు, మహేందర్ , గూడబాల్ రెడ్డి, ఎదునూరి గోపికృష్ణ, పప్పుల శ్రీకాంత్, సత్తయ్య, ఓరగంటి సత్యం, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, రఘుపతి ,పీరల విజయ్, తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ పై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేది లేదు

### ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ నాయకులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -04(అక్షరం న్యూస్ )**
సిరిసిల్ల నియోజకవర్గ ఎం ఎల్ ఏ కేటీఆర్ పైన నోటికచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు సోమవారం సిరిసిల్లలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే.మహేందర్ రెడ్డి తీరును కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీ ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, సీనియర్ నాయకులు బండి ఎల్లం లు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 మాసాలైనా నియోజకవర్గానికి రూపాయి తీసుకురాని మహేందర్ రెడ్డి తన ఉనికిని కాపాడుకోవడానికి కేటీఆర్ పైన ఇష్టమచ్చినట్టు మాట్లాడిన మాటలను సిరిసిల్ల నియోజకవర్గం ప్రజలు చూస్తున్నారని అన్నారు , కేటీఆర్ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపిన వ్యక్తిని నోటికొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు సహించరని, కేటీఆర్ తెలంగాణ ప్రజలు మెచ్చిన నాయకుడైతే, మీరు నియోజకవర్గ ప్రజలు తిరస్కరించిన నాయకుడని ఏద్దేవా చేసారు . దావోస్ పర్యటనలో కేటీఆర్ ఎన్ని వేల కోట్ల నిధులు తీసుకొచ్చారో మీ ప్రభుత్వంలో ఉన్నటువంటి ఐటీ మంత్రిని అడిగి తెలుసుకోవాలని . ఏ అంశంపైన సరిగ్గా అవగాహన లేని మీరు నోటికొచ్చినట్టు మాట్లాడితే చూసుకుంటూ ఊరుకుండేది లేదని, మాట్లాడే ప్రతి మాట జాగ్రత్తగా మాట్లాడాలని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచం నర్సింలు,కేటీఆర్ సేన మండల అధ్యక్షులు వంగూరి దిలీప్, ఎండి.జహంగీర్, కరెడ్ల మల్లారెడ్డి, పుల్లూరి శ్రీనివాస్, సుంచు రాజు, లోకం శ్రీను, అశోక్, సంజీవ్, సోషల్ మీడియా వారియర్ పరిధిపేట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్

### (రవన్న)9వ, వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ..
### సిపిఐ (ఎం ఎల్ ) మాస్ లైన్ ప్రజాపంథా..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)**
ఈనెల 9న, ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో విప్లవాభిమానులు ప్రజలు సానుభూతిపరులు కార్యకర్తలు పాల్గొనీ జయప్రదం చేయండి..కామ్రేడ్ రవన్న నిబద్ధత గల, నిర్మాణ దక్షతగల అంకితభావంగల, నమ్మిన రాజకీయ సైద్ధాంతిక విశ్వాసాలను అమలు చేసే గొప్ప విప్లవకారుడు. ప్రజాపంథా రాజకీయాల మార్గదర్శకులలో ఒకరు,ఆయన మారిన సమాజ స్థితిని అర్థం చేసుకొని బోధించిన వ్యక్తి ఆవెలుగులోనే
మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథా నడుస్తున్నది ఆయన ఆశయాలను లిముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తున్నదనీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాఅన్నారులి.
తల్లాడ పట్టణంలోఈరోజు సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా)ఆధ్వర్యంలో రవన్న వర్ధంతికి ముద్రించిన ప్రచార వాల్పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాపాల్గొని మాట్లాడుతూకామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా ఆ తర్వాత నీడమొక్రసి పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నాడు ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశాబ్ద కాలం పునాదులు వేస్తూ తీవ్ర కృషి కొనసాగించారు ఆనాడు పార్టీకి తనకు అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళాల రక్షణకు వాటిని నిలబెట్టుటకు శత్రువు దాడులను ఎదుర్కొని దళాలను ఉద్యమాన్ని నిలబెట్టడానికి తన జీవితాన్నంత రంగరించి కృషి చేశాడు అలానే మైదాన ప్రాంత ఉద్యమం ఉండదండలు లేకుండా ఏజెన్సీ ఉద్యమం నిలబడదని విశ్వసించి మైదాన ప్రాంత ఉద్యమ నిర్మాణానికి తీవ్ర కృషి చేశాడు. 1969 లో డిగ్రీ ని వదిలివేసి కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వర్ రావు తో పని చేస్తూ ఆ తరువాత 70 72 ప్రాంతంలో రహస్య జీవితంలోకి వెళ్ళాడు 50 సంవత్సరాల పాటు రహస్య జీవితం గడుపుతూనే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో 2016న మార్చి 9 బ్రెయిన్ స్ట్రోక్ తో గురై అమృత అయ్యాడు నిజాంబాద్ నుంచి తూర్పుగోదావరి దాకా ఏజెన్సీ మైదాన ఉద్యమంలో ఆయన చేసిన కృషి పట్టుదల మెలకువగా ఉద్యమాన్ని నిలబెట్టడంలో ఓపికతో కూడిన కృషి ఎంతో విలువైనదనీ కొనియాడారు. ఈనెల 9న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో రవన్న వర్ధంతి సభకు కదలి రావాలని విప్లవ అభిమానులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలోలిటియుసిఐ జిల్లాఉపాధ్యక్షులు .డి శ్రీనివాసరావు .హమాలీ సంఘం తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు సిహెచ్ రామకృష్ణ సిహెచ్ రాఘవ జి రాఘవ వెంకటేశ్వర్లు రామకృష్ణ నరసరావు యాకూబ్ గోపి వెంకటకృష్ణ రామారావు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకున్నది





### ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చు
### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, మార్చి 04,అక్షరం న్యూస్ :**
సమీకృత కలెక్టర్ కార్యాలయం సమావేశము హాలు నందు మంగళవారం ఏంపిఓ లు ,పంచాయతి కార్యదర్శిలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడు తూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని , అర్బన్, రూరల్, గ్రామా పంచాయతి లలో లే అవుట్ రేగులరైజేషన్ 25 % స్కీం పై అవగాహనా కలిపించుకొని , ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో సేకరించిన దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు. మున్సిపల్ , కలెక్టరేట్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.

## అన్ని దానాలలో కన్నా రక్తదానం మిన్న

### ...ఐఆర్సిఎస్ ఉపాధ్యక్షులు తూము రవీందర్



**పెద్దపల్లి టౌన్ మార్చి 04 అక్షరం న్యూస్**
పెద్దపెల్లి కలెక్టరేట్ ఆవరణలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో పూజారిగా పనిచేసే శ్రీ రాఘవాచార్యుల తల్లిగారు అనారోగ్యముతో ప్రైవేట్ హాస్పిటల్లో చేర్పించగా ఆమెకు ఏబి పాజిటివ్ రక్తము అవసరం ఉన్నందున పెద్దపెల్లి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు తూము రవీందర్ కి సమాచారం ఇవ్వడంతో పెద్దపెల్లి జిల్లా మంచిర్యాల జిల్లా మరియు కరీంనగర్ జిల్లాలో ఏబి పాజిటివ్ రక్తము సేకరించుటకు ప్రయత్నించి చివరకు తూము రవీందర్ ఐఆర్సిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కరీంనగర్ జిల్లా ఐఆర్సిఎస్ బాధ్యులతో మాట్లాడి ఏబి పాజిటివ్ రక్తమును సేకరించి రాఘవాచార్యులు తల్లిగారైన లక్ష్మీనరసమ్మకి రక్తము ఎక్కించి ఆమె ఆరోగ్యము తొందరగా కుదుటపడి కోలుకోనుటకు పెద్దపెల్లి డాక్టర్ టీ.కిరణ్ కుమార్, ఎండీ.ఫిజీషియన్ కి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా తూము రవీందర్ ఐఆర్సిఎస్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అనియు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయుటకు ముందుకు రావాలనియు చాలామంది రోగులు రక్తం సరైన సమయంలో అందక ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి ఒక్క ఆరోగ్యవంతుడు ప్రతి రక్తపు చుక్కకు ఉన్న విలువను గుర్తించి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో రాఘవాచార్యులు సీనియర్ సహాయకులు సమ్మయ్య మరియు డాక్టర్ టీ.కిరణ్ కుమార్ ఎండీ.ఫిజీషియన్ మరియు సాయి వంశీ హాస్పిటల్ పెద్దపల్లి సిబ్బంది పాల్గొన్నారు

## ట్రాఫిక్,పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన 12 మంది పైన కేసు నమోదు




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి - 04(అక్షరం న్యూస్ )**
ముస్తాబాద్ మండలంలో 12 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు. నాలుగు రోజుల క్రితం దేవరాజ్ అనే వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందాగా , నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ అతని మృతదేహాన్ని రహదారి పై ఉంచి వాహనదారులకు, పోలీసులకు ఇబ్బందులు కలిగించే విధంగా ధర్నా రాస్తారోకో చేసిన వారిపై మంగళవారం రోజు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా సరే ఏదైనా సమస్య వస్తే పరిష్కారం చేసుకునే విధంగా మాట్లాడాలి తప్ప రోడ్లపై బైఠాయించి ధర్నా రాస్తారోకోలు వాహనదారులకు పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే శాఖ సంబంధిత చర్యలు తప్పవని, చట్టం ఎవరికీ చుట్టం కాదు.. చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు అని,చట్టాన్ని ఎవరు అతిక్రమించి చేతుల్లోకి తీసుకోవాలని అనుకున్నా వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ముస్తాబాద్ ఎస్సై గణేష్ హెచ్చరించారు.

## రైతు బీమా రాష్ట్ర ప్రభుత్వం అందేవిధంగా చూడాలి

### మాజీ ఎంపీటీసీ పడిగే సవిత ఆంజనేయులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -04(అక్షరం న్యూస్ )**
ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందితే ఆ కుటుంబం రోడ్డు న పడకూడదు అని అప్పటి ముఖ్య మంత్రి కెసిఆర్ రైతు బీమా అమలు లోకి తీసుకచ్చి రైతులు చెల్లించాల్సిన ప్రీమియం కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది అని, ప్రస్తుత ప్రభుత్వం ప్రీమియం సకాలంలో చెల్లించక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ముస్తాబాద్ మండలం చీకోడ్ చిప్పల పల్లి మాజీ ఎంపీటీసీ పడిగే సవిత ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేసారు.వివిధ కారణాల వలన కొన్ని ఎల్ ఐ సి వద్ద మరికొన్ని డి ఏ ఓ ల వద్ద ఫెండింగ్ లో ఉన్నాయి అని. ఆపత్కాలంలో ఆదుకునే రైతు బీమా వెంటనే వచ్చేటట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు

## డి టి ఎఫ్ గంగారం మండల అధ్యక్షులు కార్యదర్శి ఏకం(గీవంగా ఎన్నిక

### అధ్యక్షులుగా ముడిగ. రామచందర్ ప్రధాన కార్యదర్శిగా మోకాళ్ళ సమ్మయ్య





**మహబూబాబాద్ జిల్లా గంగారం మార్చి 4 (అక్షరం న్యూస్)**
గంగారం మండల కేంద్రము లోని మంగళవారం రోజున జిపిఎస్ రేపల్లె వాద పాఠశాలలో ముడిగ.రామచందర్ అధ్యక్షతన డిటిఎఫ్ గంగారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ గారు హాజరైనారు. ఎవరు ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను ఐదు డి ఏ లను చెల్లించాలని మరియు పిఆర్సి నివేదికను తెప్పించుకొని త్వరగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటివల కేంద్ర ప్రభుత్వము తీసుకువచ్చిన యుపియస్ విధానాన్ని రద్దు చేసి ఓపియస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం డిటిఎఫ్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. అధ్యక్షులుగా ముడిగ రామచందర్ ప్రధాన కార్యదర్శిగా మోకాళ్ళ. సమ్మయ్య ఉపాధ్యక్షులుగా సిహెచ్ నాగేశ్వరావు వి చంద్ర కళ కార్యదర్శులుగా బి.శ్రీనివాస్ పి రజిత యం సుధాకర్ జిల్లా కౌన్సిలర్లలు గా యస్ నరసింహారావు బి సుజాత ఆడిట్ కమిటీ కన్వీనర్ గా బి రమేష్ మెంబెర్స్ గా ఈ సారంగపాణి గుమ్మడి లక్ష్మయ్య ఎన్నుకున్నారు ర్యక్రమంలో కొత్తగుడ ఉపాధ్యక్షులు డి సుధాకర్ యం రాజ కుమార్ టి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వంతారాలో సింహం పిల్లలతో మోదీ.



గాయపడిన, ఇబ్బందుల్లో ఉన్న జంతువులను సంరక్షించే లక్ష్యంతో 'వంతారా' కార్యక్రమాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అనంత్ అంబానీ ప్రారంభించిన విషయం తెలిసిందే. వన్యప్రాణుల రక్షణ, పునరావాసం, సంరక్షణ కేంద్రమైన ఈ వంతారాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ౦ంగళవారం సందర్శించారు. ప్రధాని మోదీ ప్రస్తుతం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా గిర్ అడవుల్లో సఫారీకి వెళ్లారు. ఇవాళ జామ్‌నగర్‌లోని వంతారాను సందర్శించారు. వన్యప్రాణుల ఆసుపత్రిని, జంతువుల కోసం ఏర్పాటు చేసిన స్కాన్‌లులు మొదలైన వాటితో కూడిన పశువైద్య సౌకర్యాలను వీక్షించారు. అంతే కాకుండా వైల్డ్‌లైఫ్ అనస్థీషియా, కార్డియాలజీ, నెఫ్రాలజీ, ఎండోస్కోపీ, డెంటిస్ట్రీ, ఇంటర్నల్ మెడిసిన్ మొదలైన అనేక విభాగాలను కూడా పరిశీలించారు. వంతారాలో పునరావాసం పొందుతున్న వివిధ జాతుల జంతువులతో ప్రధాని సన్నిహితంగా మెలిగారు. అక్కడ సింహాల పిల్లలకు , జిరాఫీలకు ఆహారం అందించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. దేశ, విదేశాల్లో గాయపడిన, ప్రమాదంలో చిక్కుకున్న జంతువులను కాపాడి, చికిత్స చేసి, సంరక్షించి, పునరావాసం కల్పించడం 'వంతారా' ముఖ్య లక్ష్యం. వంతారా అనేది కృత్రిమ అడవి. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిలయన్స్ రిఫైనరీ కాంప్లెక్స్‌లో 3 వేల ఎకరాల్లో ఇది ఉన్నది. ఈ అడవిలో 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏనుగుల కోసం ప్రత్యేకంగా దవాఖాన ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్దది. ఇందులో దాదాపు 2వేల వన్యప్రాణులను సంరక్షిస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు.

## మహా రాజకీయాల్లో కాకరేపుతున్న సర్పంచ్ హత్య కేసు.. మంత్రి పదవికి ధనంజయ్ ముండే రాజీనామా



మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మంత్రివర్గంలోని కీలక నేత తన పదవికి రాజీనామా చేశారు. పౌర సరఫరాల శాఖ మంత్రిగా ఉన్న ధనంజయ్ ముండే రిజైన్ చేశారు. సర్పంచ్ హత్య కేసులో ఆయనపై ఆరోపణలు రావడంతో సీఎం ఫడ్నవీస్ సూచనల మేరకు ధనంజయ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఆయన రాజీనామాను తాను ఆమోదించినట్లు సీఎం తెలిపారు. అనంతరం ఆ రాజీనామా పత్రాన్ని గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు పంపినట్లు మీడియాకు తెలిపారు. కాగా, బీడ్ సర్పంచ్ సంతోష్ దేశ్‌ముఖ్‌ను డిసెంబర్ 9న కొందరు దుండగులు కిడ్నాప్ చేసి హత్య చేశారు. ఈ హత్య స్థానిక రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఈ హత్య కేసులో మంత్రి ధనంజయ్ ముండే సహాయకుడు వాల్మిక్ కరాడ్ పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. దీంతో అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. బీడ్ జిల్లా పోలీస్ స్టేషన్‌లో ఉన్న నిందితుడిని మంత్రికి అత్యంత సన్నిహితుడైన బాలాజీ తండాలే కలవడం చర్చకు దారితీసింది. ఈ ఘటన రాజకీయంగానూ వేడి పుట్టించింది. ఈ క్రమంలో ధనంజయ్‌పై ప్రతిపక్షాలతో పాటు పలువురు మహాయుతి నేతలు సైతం విమర్శలు చేస్తున్నారు. దర్యాప్తు అధికారులు, స్థానిక రాజకీయ నేతలు కుమ్మక్కయ్యారని ఎన్సీపీ (శరద్ పవార్ వర్గం) నేతలు ఆరోపిస్తున్నారు. దర్యాప్తులో పారదర్శకత కొరవడిందని, మంత్రి ముండే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఫడ్నవీస్ మంత్రి ధనంజయ్‌ను రాజీనామా చేయమని కోరినట్లు తెలుస్తోంది. సీఎం సూచన మేరకు ధనంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం.

## రష్యాపై ఆంక్షలు ఎత్తివేసే దిశగా ట్రంప్ సర్కార్ అడుగులు



రష్యా - ఉక్రెయిన్ యుద్ధంలో ముందు నుంచీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మద్దతుగా నిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ట్రంప్.. రష్యాపై ఇప్పుడు మరింత ప్రేమను చూపిస్తున్నారు. యుద్ధం ముగింపు మాత్రమే కాకుండా మాస్కోతో సంబంధాలను మరింత బలపరచుకోవాలని ఆశిస్తున్నారు. ఇందులో భాగంగా రష్యాపై ఆంక్షలను ఎత్తివేసేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో ప్రపంచ దేశాలు రష్యాపై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తాజాగా ఆ ఆంక్షలను తొలగించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలిసింది. రష్యాకు చెందిన కొన్ని సంస్థలు, వ్యక్తులకు ఉపశమనం కల్పించే దిశగా ట్రంప్ సర్కార్ చర్యలు చేపట్టినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. ఇందుకు సంబంధించిన ముసాయిదా జాబితాను రూపొందించాలని విదేశీ వ్యవహారాలు, ట్రెజరీ మంత్రిత్వ శాఖలను వైట్ హౌస్ ఆదేశించినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. దీనిపై రష్యన్ ప్రతినిధులతో అమెరికా అధికారులు చర్చలు జరిపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్టు సమాచారం.

# బర్డ్‌ఫ్లూపై కలెక్టర్




బళ్లారి(బెంగళూరు): ఏవియస్ ఇన్‌ఫ్లూఎంజా (బర్డ్‌ఫ్లూ) అనేది పక్షుల్లో వైరస్ వల్లకలిగే వ్యాధి అని, ఇది అంటు వ్యాధి కాదని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా అన్నారు. నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణంగా చల్లని ప్రాంతాల నుంచి వలస పక్షులు సంతానోత్పత్తికి వచ్చినప్పుడు వాటి రెట్టలు, ఈకలు, నోరు, కళ్ల నుంచి వచ్చే స్రావాల ద్వారా వ్యాప్తి చెందే అవకాశంఉందని ఈ వ్యాధి పక్షులకు వ్యాపిస్తుందన్నారు. ప్రజలు మాంసం, గుడ్లను 70డిగ్రీల వద్ద కనీసం 30నిమిషాలు ఉడికించినప్పుడు వైరస్ నాశనం అవుతుందన్నారు. మాంసం, గుడ్లను బాగా ఉడికించి తినాలన్నారు. జిల్లాలో తొలిసారిగా ఫిబ్రవరి23న కురేకుప్ప పౌల్ట్రీ బ్రిడింగ్‌లో పెంచిన ఆసిల్, కావేరి జాతుల కోళ్లలో చికెన్ ఫ్లూ లక్షణాలు కనిపించాయి. కొన్ని చోట్ల చనిపోయాయి. చనిపోయిన కోళ్ల నమూలాలను తదుపరి పరీక్షల కోసం బెంగళూరు లోని ఐఏహెచ్ , వైబీహెచ్‌కి పంపారు. భోపాల్‌లోని ఐసీఏఆర్ నేషనల్ హై సెక్యూరిటీ యూనియన్ డీసీజ్ లాబోరేటరి నుంచి ధ్రువీకరించిన కేసు నివేధించబడిన తర్వాత బర్డ్‌ఫ్లూగా ప్రకటించారు. మార్గదర్శకాల ప్రకారం 2400 కోళ్లను శాస్త్రీయంగా పారేసినట్లు తెలిపారు. జిల్లాలోని కోళ్లు, బాతులు వలస పక్షులు అసాధారణంగా చనిపోతే వెంటనే సమీపంలోని పశువైద్య విభాగానికి సమాచారం ఇవ్వాలని జిల్లాపంచాయితీ ముఖ్యకార్యనిర్వహణాధికారి మహ్మద్ హారిస్ సుమేర్ అన్నారు. దరోజీ సరస్సు ప్రాంతానికి వివిధ రకాల పక్షులు వలస వస్తాయి. ఈ విషయాన్ని పర్యవేక్షిస్తున్నామని ఆయన అన్నారు

అధికారుల సూచనలు.. జిల్లాలో ఏవియస్ ఇన్‌ఫ్లూఎంజా గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులను ఇప్పటికే ఆదేశించారు. కోళ్లలో ఏవైనా అసాధరణ మరణాలు కనిపిస్తే వెంటనే పశుసంవర్ధక శాఖకు తెలియజేయాలని గ్రామపంచాయితీత పరిధిలోని కోడి మాంసం గుడ్లు అమ్మకాల దుకాణాల్లో ఉత్పన్నమయ్యే వ్యర్థాలను సక్రమంగా పారవేసేందుకు చర్యలు తీసుకోవాలని కోళ్లఫాంల యజమానులను ఆదేశించినట్లు తెలిపారు. ఈసందర్భంగా పశు సంవర్ధక, పశువైద్య సేవల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ హనుమంత నాయక్ కరబారి, అసిస్టెంట్ డైరెక్టర్ డా.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ వేధింపులు..

## చెప్పుతో కొట్టిన మాజీ సీఎం కుమార్తె



అస్సాం: అస్సాం మాజీ ముఖ్యమంత్రి ప్రఫుల్ల కుమార్ మహంత కుమార్తె తన ఇంట్లో పనిచేసే డ్రైవర్‌పై దాడి చేసింది. మద్యం మత్తులో సదరు డ్రైవర్ తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని, తనను మాటలతో దుర్భాషలాడాడని ఆమె ఆరోపించింది. ఈ మేరకు అతడిని చెప్పుతో కొట్టి బుద్ధి చెప్పింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియోలో.. సదరు వ్యక్తి ఆమె ముందు మోకరిల్లుతున్నట్లు కనిపిస్తుంది. తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఆ మహిళ.. డ్రైవర్‌ను చెప్పుతో కొడుతుంది. ఈ ఘటన డిస్పూర్ లోని ఎమ్మెల్యేల గెస్ట్‌హౌస్ లోపల జరిగినట్లు తెలుస్తోంది. సదరు వ్యక్తి గత కొన్నేళ్లుగా తన తండ్రి వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని ఆమె తెలిపింది. అయితే, నిత్యం మద్యం తాగి వచ్చి తనతో దురుసుగా ప్రవర్తించేవాడని ఆరోపించింది. ఈ విషయమై గతంలో అనేకసార్లు అతడిని హెచ్చరించినట్లు తెలిపింది. అయితే, సోమవారం రోజు అతడు ఫుల్‌గా తాగి వచ్చి తన డోర్ కొట్టాడని, అందుకే అతడికి ఈ విధంగా బుద్ధి చెప్పినట్లు మహంత కూతురు వివరించింది.

## కృష్ణా జలాల కోసం ఆంధ్రాకు తమిళనాడు అధికారులు..



చెన్నై: నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేలా కృష్ణ జలాల నిర్వహణ రుసుము చెల్లించేందుకు రాష్ట్ర అధికారులు త్వరలో ఆంధ్ర రాష్ట్రం వెళ్లనున్నారు. రాజధాని నగరం చెన్నై ప్రజల దాహార్తి తీర్చేలా నదీజలాల ఒప్పందంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రం కండలేరు డ్యాం నుంచి ప్రతి ఏడాది 12 టీఎంసీల నీటిని విడుదల చేయాల్సి ఉంది. కానీ, ఇప్పటివరకు ఒప్పందం మేరకు నీటిని విడుదల చేసిన దాఖలాలు లేవు. 2023-24వ సంవత్సరంలో 2.41 టీఎంసీలు, 2024-25వ సంవత్సరంలో 2 టీఎంసీల నీరు మాత్రమే విడుదల చేశారు. ఈ నీటిని పొందేందుకు, ప్రతి ఏడాది నిర్వహణ రుసుముగా రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు చెల్లిస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు 4 టీఎంసీల నీరు వదలాల్సి ఉండగా, ఇప్పటివరకు 2 టీఎంసీలు మాత్రమే అందింది.

మిగిలిన 2 టీఎంసీల నీరు పొందితే, నగర ప్రజలకు వేసవిలో అంతరాయం లేకుండా తాగునీరు సరఫరా చేసే అవకాశముంది. అందువల్ల, ఆ నీటిని పొందేందుకు జలవనరుల శాఖ చర్యలు చేపట్టింది. ఆ శాఖ అధికారుల బృందం త్వరలో ఆంధ్ర రాష్ట్రానికి వెళ్లనుంది. ఆ సమయంలో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నిర్వహణ రుసుము చెల్లించనున్నట్లు చెన్నై మండల జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

## ఉత్తరాదిలో మూడో భాష ఏది..? కేంద్రానికి తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రశ్న



జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య ఒకరకంగా యుద్ధమే జరుగుతోంది. కేంద్రం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రాన్ని స్టాలిన్ ప్రభుత్వం ముందు నుంచీ వ్యతిరేకిస్తూ వస్తోంది. తమిళనాడు ప్రభుత్వం నిర్ణయంపై పలు వర్గాల నుంచి మద్దతు లభిస్తుండగా.. మరికొంతమంది వ్యతిరేకిస్తున్నారు. తమిళనాడులో విద్యార్థులకు మూడో భాషను నేర్చుకోవడానికి ఎందుకు అనుమతించడం లేదని కొందరు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సీఎం స్టాలిన్ తాజాగా స్పందించారు. మూడు భాషల ఫార్ములాను తాను వ్యతిరేకిస్తున్నట్లు స్టాలిన్ మరోసారి స్పష్టం చేశారు.

'తమిళనాడు విద్యార్థులు మూడో భాషను నేర్చుకునేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారంటూ మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. మరి ఉత్తరాదిలో మూడో భాషగా దేనిని నేర్పుతున్నారో మాత్రం చెప్పరెందుకు..?. అక్కడ రెండు భాషలను మాత్రమే బోధిస్తున్నట్లయితే ఇక్కడ మాత్రం మూడు భాషాలను నేర్చుకోవాల్సిన అవసరం ఏముంది..?' అని కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని సీఎం స్టాలిన్ నిలదీశారు. త్రిభాషా సూత్రం ప్రకారం ఉత్తరాదిన ఏ భాష నేర్పిస్తున్నారో చెప్పాలని కేంద్రాన్ని స్టాలిన్ డిమాండ్ చేశారు. మరోవైపు, స్టాలిన్ కుమారుడు, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ సైతం ఇదే అంశంపై కేంద్రాన్ని నిలదీశారు. జాతీయ విద్యావిధానం ముసుగులో కేంద్రం తమపై హిందీ భాషను బలవంతంగా రుద్దుతోందని ఆరోపించారు. ఇలాంటి ప్రయత్నాలను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. తాము మాత్రం ఎప్పటికీ జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయబోమని ఆయన తేల్చిచెప్పారు.

## విపశ్యన ధ్యానం కోర్సుకు వెళ్లనున్న కేజ్రీవాల్.. పదిరోజుల పాటూ అక్కడే..!



ఇటీవలే జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం పార్టీ కార్యకలాపాలకే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన 'విపశ్యన ధ్యానం కోర్సు'కు వెళ్లనున్నట్లు తెలిసింది. పది రోజుల పాటూ ఈ ధ్యాన కార్యక్రమంలో పాల్గొననున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఇందుకోసం ఆయన పంజాబ్‌లోని హెూషియార్‌పుర్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మార్చి 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ ఆయన ధ్యాన కేంద్రంలోనే ఉండనున్నట్లు తెలిసింది. కాగా, గతంలోనూ కేజ్రీ పది రోజులపాటూ విపశ్యన ధ్యానం చేసిన విషయం తెలిసిందే. 2023 డిసెంబర్‌లో హెూషియార్‌పుర్‌లోని ధ్యాన కేంద్రంలోనే ఉన్నారు. ఇప్పుడు మరోసారి ఆయన అక్కడికి వెళ్లనున్నారు. విపశ్యన మెడిటేషన్ అనేది పురాతన భారతీయ ధ్యాన పద్ధతి. ఇందులో అభ్యాసకులు వారి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోడానికి కోర్సు పూర్తయ్యేవరకు పదిరోజుల పాటు ఎవరితో మాట్లాడకుండా ఉంటారు. అలాగే అభ్యాసన కేంద్రం నుంచి బయటకు రావడం అనేది ఉండదు. బయటివ్యక్తులకు ఇందులో ప్రవేశం ఉండదు. కాగా, కేజ్రీవాల్ చాలా కాలంగా విపశ్యన ధ్యాన సాధన చేస్తున్నారు. గతంలో బెంగళూరు, జైపూర్‌తోసహా అనేక ప్రాంతాల్లో ఆయన ధ్యానం సాధన చేశారు.

# హిందువులు హలాల్ ఆహారాన్ని త్యజించాలి

- హలాల్ ఆహారాన్ని తీసుకోకూడదు, తినవద్దు
- చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి



చొప్పదండి /కరీంనగర్, మార్చి 04 (అక్షరం న్యూస్ )

హిందువులు జట్కా మాంసాన్ని మాత్రమే స్వీకరించాలని హలాల్ ను త్యజించాలని చొప్పదండి ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

చొప్పదండి మండలం దేశాయిపేట గ్రామంలో హిందు చైతన్య వేదిక ఆధ్వర్యంలోహలాల్ వద్దు – జట్కా ముద్దు పేరుతో దేశాయిపేట మాజీ సర్పంచ్ గుంట. రవి ఆధ్వర్యంలో జరిగిన కరపత్రం విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక నిజమైన హిందువు హిందువుగా, ముస్లిం ముస్లిం గా, క్రైస్తవుడు క్రైస్తవుడుగా జీవించడమే నిజమైన సెక్యులరిజమని హిందువులు నూటికి నూరు శాతం తన ఆచార వ్యవహారాలను తూచా తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.తమ ఇళ్లల్లో జరిగే శుభ అశుభ కార్యక్రమాలలో హలాల్ మాంసాన్ని వడ్డించడం వలన విందుకు హాజరైనటువంటి హిందువులు ఇబ్బంది పడుతున్నారని అందుచేత కేవలం జట్కా మాంసాన్ని మాత్రమే వడ్డించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం రమేష్ చైతన్య గీతాలు ఆలపించారు కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా కన్వీనర్ ధ్యావా సంతోష్ కుమార్, గుర్రం ఆనంద రెడ్డి, పాకాల మహేష్, కనకం శ్రీనివాస్, ముదిగంటి సురేష్ ముదిగంటి అశోక్, గుండె వెంకటేష్, దండే రవీందర్, రాచకొండ రమేష్, పెరుమాండ్ల రవి, పాకాల మోహన్, దుబ్బాక మల్లేశం, వడ్నాల శశిధర్, సింగిరెడ్డి ప్రకాష్ రెడ్డి, వెల్మ మల్లవ్వ, పెరుమాండ్ల అంజయ్య తొట్ల నరసయ్య పెరుమండ్ల తిరుమల, పెరుమాండ్ల భారతవ్వ, పాకాల ఎల్లమ్మ, పంజాల జమున, పాకాల సుశీల, పెరుమాండ్ల రేణుక కందుల సత్తవ్వ నీరటి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు పట్ల బిజెపి విజయోత్సవ సంబురాలు



చొప్పదండి/ కరీంనగర్, మార్చి 04 (అక్షరం న్యూస్ )

భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాదించడంతో బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం చొప్పదండి ఎన్టీఆర్ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ విజయంతో ఉపాధ్యాయ లోకంలో బిజెపిపై ఉన్న అపారమైన విశ్వాసం, నమ్మకం మరింత బలపడిందని,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏకైక పార్టీ బిజెపి మాత్రమే కాగా, మిగతా పార్టీలు పోటీ చేయడానికి కూడా ధైర్యం చేయలేకపోయాయని అన్నారు. బిజెపికి అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చిన బిజెపి అండగా ఉంటుందని, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ 317 జీవోను రద్దు చేయాలని చేసిన పోరాటాన్ని గుర్తించి ఉపాధ్యాయులు ఇంతటి చారిత్రాత్మకమైన గెలుపును అందించారని అన్నారు. తెలంగాణ ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు భైరాగోని కిట్టు గౌడ్, బిజవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, నాయకులు బత్తిని ప్రశాంత్, ఎడవెల్లి రాజారాం, జిట్ట కుమార్, చల్ల అనూష్, సిరిపురం గంగారాం, కోటగిరి ప్రశాంత్, స్వర్గం కళ్యాణ్, చీకటి పవన్, మారుతి తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయం బిజెపి నాయకులు



ఓదెల/పెద్దపల్లి మార్చి 04(అక్షరం న్యూస్) టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన మల్కా కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధిస్తున్న సందర్భంగా ఓదెల మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబరాలు ఓదెల మండల కేంద్రంలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే జనరల్ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య ని మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించిన ఉపాధ్యాయులకు, గెలుపు కోసం పనిచేసిన బిజెపి కార్యకర్తలకు నాయకులకు ఓటర్ మహాశయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ మోసపూరిత గ్యారంటీలకు ఎవరు నమ్మరని తెలంగాణలో కూడా రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో బిజెపి గెలవడం ఖాయమని ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలంగా నమ్ముతున్నారని అదేవిధంగా బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పథకాలు రూపకల్పన చేశారని అదేవిధంగా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించడం ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలంగాణలో బిజెపి గెలవడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్. శనివారం రమేష్ ,తీర్తాల కుమారస్వామి, రాజేంద్రప్రసాద్, కౌన్సిల్ మెంబర్ చర్లపల్లి రాజు, పుల్లూరి పృథ్వీరాజ్, ఎరవెల్లి అనిల్ రావు, ఎండి తాజుద్దీన్, పులి కొమురయ్య, కొంగారి అనిల్, తోట్ల సతీష్, శనిగారపు రమేష్, పుల్ల సదయ్య, ఎంబడి కుమార్, యువ నాయకులు కారెంగుల నవీన్ దాత రాకేష్, గిట్ల రమణారెడ్డి, గిట్ల శ్యాంసుందర్ రెడ్డి చీదూరు రమేష్ సిరిసేటి శ్రీనివాస్ కొల్లూరు మదనయ్య రాచర్ల అశోక్, మెరుగు సారంగం, భూషణ వేణి సత్యనారాయణ, గిట్ల దినేష్ రెడ్డి, కర్రె ప్రభాకర్, కొక్కుల శ్రీకాంత్, రాంనేని శివ, రామినేని సతీష్, పరిస శ్రీనివాస్, మాడుగులు ఎల్లారెడ్డి, యాతం అనిల్, దేవరకొండ శ్రీనివాసు, రెడ్డిపాక శ్యామ్, క్యాతం సాయి, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

**బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**





రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 04 / అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మణికొండ మున్సిపల్ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నరు. మంగళవారం బీఆర్ఎస్ మణికొండ నాయకులు, కార్యకర్తలు మొదలు పెట్టిన గుడ్ మార్నింగ్ మణికొండ మార్నింగ్ వాక్కు ప్రజల తరపున పూర్తి మద్దతు లభిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. పుప్పాలగూడ పరిధిలోని పెంటయ్య నగర్ 1, 2 ప్రాంతాలలోనీ ఇరుకుగా ఉన్న వీధి వీధికి తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. అసంపూర్తిగా ఉన్న చిన్న పాటి రహదారులతో పాటు డ్రైనేజీ వ్యవస్థ కూడా సరిగా లేని, కుప్పతొట్టిగా కుప్పలు కుప్పలుగా చెత్తాచెదరం పడి ఉండి దోమల బెడదతో తీవ్ర ఇబ్బందిగా ఉందనీ, మంచి నీటి సరఫరా కూడా సరీగా లేనందు వల్ల ఇక్కట్ల పాలౌతున్నామని స్థానిక ప్రజలు తమ బాధలను తన దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా స్థానికంగా ఉన్న హొటల్ కు సంబంధించిన చిమ్నీల ద్వారా వచ్చే వేడి ఆవిరి వల్ల ప్రజలు తీవ్ర అస్వస్థతకు గురి అవుతున్నారని, అనుమతి లేకుండా వంట గ్యాస్ సిలిండర్ల మార్పిడి పెద్ద ఎత్తున చురుకుగా సాగుతుందన్న విషయం గమనించడం జరిగిందన్నారు. అగ్ని మాపక వాహనము కూడా వెళ్ళలేని ఆ ఇరుకు సందుల్లో గ్యాస్ మార్పిడి వల్ల అనుకోని ప్రమాదం జరుగుతే అక్కడ నివసించే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్న సంగతి గమనించి ఇట్టి విషయమై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రమాదం వాటిల్లక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, ఉపేందర్నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, కీర్తి లత గౌడ్, మాల్యాద్రి నాయుడు, బండమీది మల్లేష్, కిరణ్ యాలాల, కృష్ణ రాజీ, సుమనళిని, భాను చందర్, కందాట ప్రవీణ్, రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 6న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్ లోని వై.ఎస్.కె. ఇన్ఫో టెక్ ప్రైవేటు లిమిటెడ్ లో అసెంబ్లింగ్ ఆపరేటర్, టెక్నికల్ టీమ్ సపోర్ట్, క్వాలిటీ చెకర్స్ ఖాళీల కొరకు ఎస్.ఎస్.సి., ఐ.టి.ఐ., ఏదేని డిగ్రీ పాస్, ఫెయిల్ అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎంపికైన వారికి వేతనం 16 వేలు ఉంటుందని అన్నారు.అలాగే హైదరాబాద్ లోని జి.జే. సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ లో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ ఖాళీల కొరకు ఏదేని డిగ్రీ అర్హత కలవారు దరఖాస్తు చేసుకోవాలని, వేతనం 13 వేలు ఉంటుందని అన్నారు.మొత్తం 500 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులని, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మార్చి 11 లోపు ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు సమర్పించాలి...

**జిల్లా పరిశ్రమల అధికారి టి. సీతారాం**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)

మార్చి 11 లోపు ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు సమర్పించాలని జిల్లా పరిశ్రమల అధికారి టి. సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి ఐదువేల రూపాయల భత్యం, ఒకేసారి 6 వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని, 12 నెలల పాటు ఇంటర్న్ షిప్ కాల వ్యవధిలో కనీసం ఆరు నెలల ఉద్యోగ శిక్షణ ఉంటుందని, వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందేందుకు వృత్తిపరమైన వాణిజ్య నెట్వర్క్ రూపొందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకునేందుకు ఇంటర్న్ షిప్ ఉపయోగపడుతుందని అన్నారు.

21 నుంచి 24 సంవత్సరాల వయస్సు గల యువత ఇంటర్న్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని, వీరి కుటుంబంలో ఎవరు ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండకూడదని, గత సంవత్సరపు కుటుంబ సంవత్సర ఆదాయం 8 లక్షల లోపు ఉండాలని, పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిప్లొమా, డిగ్రీ చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

దరఖాస్తు ప్రక్రియ మార్చి 11 లోపు పూర్తి చేయాలని ఆసక్తి అర్హత కలవారు %జూఎఱఅవతీఅంష్ట్రఱజూ.ఎమొ.శ్ర్రశీఙ.ఱఅ% పోర్టులో లాగిన్ చేసి ఆసక్తి గల వివిధ రంగాలలో అవకాశాలు అన్వేషించి గరిష్టంగా ఐదు ఇంటర్న్ షిప్ లను ఎంపిక చేసుకోవచ్చని, ఇతర వివరాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800 11 6090 లో సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్ని గ్రామాల ట్రాక్టర్లకు ఇసుక రవాణా పర్మిషన్లు ఇవ్వాలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి -04(అక్షరం న్యూస్ )

అన్ని గ్రామాల ట్రాక్టర్లకు ఇసుక రవాణా పర్మిషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ముస్తాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ భూపేష్ కు ట్రాక్టర్ల యజమానులు కాంపెల్లి శ్రీనివాసు, చెవుల బాలేళ్లు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని మూడు గ్రామాల ట్రాక్టర్ల కే ఇసుక రవాణాకు అనుమతించడం సమంజసం కాదని, మండలంలోని మిగతా అన్ని గ్రామాల ట్రాక్టర్లకు ఇసుక రవాణా అనుమతిని ఇవ్వాలని పేర్కొన్నారు. ఇకపై ఏకపక్షంగా కొన్ని గ్రామాలకే ఇసుక రవాణాకు అనుమతినిస్తే నిలతీస్తామని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఇసుక రవాణా పేరిట కొందరు ఇతర ప్రాంతాలకు అధిక ధరకు విక్రయిస్తూ వ్యాపారం చేయడాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో

రంజిత్, భూములు, రాజానర్సు, శ్రీకాంత్,కిషన్,ఈశ్వర్,ఎల్లం,నరేష్,రాజశేఖర్ భూమా రాజు,అశోక్, సత్తి రెడ్డి,మనోహర్, స్టీవన్ తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యుత్ అందించడం మా లక్ష్యం..

**వైరా విద్యుత్ శాఖ అధికారులు..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 4 (అక్షరంన్యూస్)

వైరా సబ్ స్టేషన్ పరిధిలోనే ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే మా లక్ష్యమని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.మంగళవారం వైరా సబ్ స్టేషన్ లో వేసవిలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం ఇతర అవసరాల దృష్ట్యా 5%వీవా% పవర్ ట్రాన్స్ఫార్మర్స్ (పిటిఆర్) ను మర్చి 8%వీవా% ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు, దీనివలన వైరా మండలం లో ఉన్న ప్రతి ఒక విద్యుత్ వినియోగదారుని నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. .ఈ కార్యక్రమంలో డిఈ లు బండి శ్రీనివారావు, బద్రు పవర్ , ఏడిఈ పి. కిరణ్ కుమార్ ,ఏఈలు పి. సుందర్ కుమార్, పీ. వెంకటసాయి, బి. భోజ్య నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )మార్చి %ూ4:

మండలం లోని ఖిలాశాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారంస్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులుగా శాగ కిరణ్మయి డిఈవో గా స్వప్నిక ఎంఈవో గా తరుణ్ అటెండర్ గా రాహుల్ తోపాటు 15 మంది పదవ తరగతి విద్యార్థులు సబ్జెక్ట్ టీచర్లు గా వ్యవహారించి ఆరు నుండి పది తరగతులు బోధించారు. అనంతరం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భారత రవీందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిధి గా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బూరుగు లావణ్య పాల్గొన్నారు .ఈ సందర్భంగా హెచ్ ఎం రవీందర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు , పని విభజన సమిష్టి కృషి భావనలు, బోధన విలువలు పెంపోందుతాయని అన్నారు. విద్యార్థుల బోధనా విధానాన్ని అంచనా వేయడానికి న్యాయ నిర్ణేతలుగా ఎం రాములు, పి ప్రవీణ్ కుమార్ లు వ్యవహారించారు, కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసులు లు సమన్వయకర్తలు గా వ్యవహరించగా ఉపాధ్యాయ బృందం విద్యార్థినివిద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆ కట్టుకున్నాయి.

# లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి..

డిఎంఅండ్ హెచ్వొకు మహిళా సంఘాల వినతి..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)



ఖమ్మం : చింతకాని మండల పరిధిలోని కోదుమూరు గ్రామంలో లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, పివోడబ్ల్యూ మహిళా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కళావతి బాయి వినతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల నేతలు మాట్లాడుతూ మనోజ్, చారి, కాత్యాయిని అనే వ్యక్తులు కాసులకు కక్కుర్తి పడి లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని వారు ఆరోపించారు. వరంగల్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన పలువురు గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ ఆడ శిశువైతే గర్భస్రావం చేస్తున్నారని వారు తెలిపారు. అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని వారిని కఠినంగా శిక్షించాలని దీని వెనక ఉన్న సూత్రదాలు, పాత్రధారులపై కేసులు నమోదు చేసి నిష్పాక్షపాతంగా విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంభిస్తే ఆందోళన ఉధృతం చేస్తామని వారు తెలిపారు. ఇటువంటి లింగ నిర్ధారణ పరీక్షల కారణంగా భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నాయకులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి, తాటి నిర్మల, సిహెచ్ సీతామహాలక్ష్మి, సిహెచ్ శిరోమణి, ఎ. మంగతాయి, పి. ఝాన్సీ తదితరులు ఉన్నారు.

# ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకుకనీస అభ్యాసన సామర్థ్యాల పెంపు లక్ష్యం..
- ఖమ్మం జిల్లాలో 7 పాఠశాలల్లోపైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు..
- 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. తరగతి విద్యా బోధనను పరిశీలించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్

సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ)ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 53వ డివిజన్ ఎన్.ఎస్.పి. కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏ.ఐ. విద్యా బోధనను పరిశీలించి, ఏ.ఐ. విద్యా బోధనకు అవలంబిస్తున్న పద్ధతులను తెలుసుకున్న కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ.) ను వినియోగిస్తూ విద్యార్థులను ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ. సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో 7 ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఏ.ఐ. విద్యా బోధనను ప్రారంభిస్తున్నామని, ఖమ్మం అర్బన్ ప్రాంతంలో నాలుగు పాఠశాలలు, నేలకొండపల్లి మండలం సింగిరెడ్డి పాలెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సత్తుపల్లి మండలంలోని సిద్ధారం, ఎన్టీఆర్ నగర్ లలో ప్రాథమిక పాఠశాలలో ఈ బోధన ఏర్పాటు చేశామని అన్నారు.ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఏ.ఐ. ను వినియోగించడం జరుగుతుందని, పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు.

ప్రభుత్వ ప్రాథమిక ఎన్.ఎస్.పి. పాఠశాలలో 3 నుండి 5వ తరగతిలో వెనకబడిన ప్రతి 10 మంది విద్యార్థులను ఎంపిక చేసి, ప్రస్తుతం తెలుగు, గణితంలో ఏ.ఐ. ద్వారా పాఠాలను బోదించడం జరుగుతుందని అకడమిక్ మానిటరింగ్ అధికారి రవి కుమార్ కలెక్టర్ కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. పిల్లలతో ఏ.ఐ. ద్వారా తెలుగు చదివించి వాటి అర్థం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, ఎం.ఈ.ఓ. శైలజా లక్ష్మీ, జి.సి.డి.ఓ. తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుర్రి వెంకన్న, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- వేసవిలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కోర్సులు ఏర్పాటు...
- జీవనోపాధి, నైపుణ్య సముపార్జన, అవగాహన (సంకల్ప్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)

నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఉపాధి అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ అక్విజిషన్ అండ్ నాలెడ్జ్ అవేర్నెస్ ఫర్ లైవ్లిహుడ్ ప్రమోషన్ (సంకల్ప్) కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.సంకల్ప్ కార్యక్రమ అమలుకు తీసుకోవాల్సిన కార్యాచరణపై అధికారులతో అదనపు కలెక్టర్ చర్చించి, పలు సూచనలు చేశారు. కెరియర్ కౌన్సిల్ సెల్, ప్రతి కళాశాలలో నైపుణ్య శిక్షణ, స్కిల్స్ సెల్, స్కిల్ డెవలప్మెంట్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూలి జిల్లాలో వివిధ శాఖల ద్వారా నైపుణ్య అభివృద్ధి, స్కిల్ డెవలప్మెంట్ క్రింద చేపట్టే కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సమన్వయం చేసుకుంటూ శిక్షణ నుంచి చిన్న వ్యాపారం ప్రారంభించే వరకు అవసరమైన సహాయ, సహకారాలను అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

యువతకు ప్రస్తుత ట్రెండ్, డిమాండ్ ప్రకారం అవసరమైన కోర్సులలో శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. యువతకు అందించే కోర్సుల వివరాలు, అర్హత, వసతి అంశాలను పూర్తిగా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న వివిధ వర్గాల రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో సమ్మర్ సమయంలో నెల రోజుల పాటు ప్రత్యేక ప్రోగ్రాం క్రింద వివిధ కోర్సులలో శిక్షణ ఏర్పాటు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు స్కిల్ అప్ గ్రెడేషన్, వారి వారసులకు కెరియర్ గైడెన్స్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా శిక్షణా కార్యక్రమాలు, టీ- ఐడియా, టి - ప్రైడ్, పీఎం విశ్వకర్మ, పిఎంఎఫ్ఎంఈ, ఉపాధి కల్పన మొదలగు వివిధ కార్యక్రమాల వినియోగిస్తూ నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలుచేపట్టాలని, సంపూర్ణ అవగాహనతో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.

రైతు వేదికలను వినియోగిస్తూ ఆధునిక సాగు పద్ధతులు, వివిధ పంటలు, హార్టికల్చర్, వ్యవసాయ అధికారి పరీక్షలపై అవగాహన కల్పన కార్యక్రమాలకు చర్యలు చేపట్టాలని అన్నారు. అధికంగా పంట పండిస్తున్న రైతుల సాగు పద్ధతులు అనుభవాలను ఇతరులకు తెలిసేలా చూడాలని అన్నారు. డి మార్ట్ వంటి వాణిజ్య కార్యకలాపాలకు వినియోగపడేలా కూరగాయల పెంపకం, పూల మొక్కల పెంపకం ప్రోత్సహించాలని అన్నారు.

జిల్లాలో వివిధ శాఖల క్రింద చేపట్టే నైపుణ్య శిక్షణ కార్యక్రమాలపై ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సోమవారం మరోసారి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి. నవీన్ బాబు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పురంధర్, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ వి. విజేత,

జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. సుజాత, ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస రావు, వ్యవసాయ, కార్మిక శాఖ, ఎస్టీ వెల్ఫేర్, డి.ఆర్.డి.ఓ కార్యాలయ, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి..
- ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది విధులకు సకాలంలో హాజరు కావాలి..
- ఆసుపత్రి ఏర్పాటు చేసిన వైద్య సేవల సూచికలు, హెల్ప్ డెస్క్ పరిశీలన..
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని మంగళవారం జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, వెయిటింగ్ హాల్, ల్యాబ్, డయాగ్నొస్టిక్ సెంటర్, ఎంపిహెచ్ డబ్ల్యు. ట్రైనింగ్ సెంటర్, ఎంసిహెచ్, ఓపి, ఇన్ పెషెంట్ వార్డు, అవుట్ పేషేంట్ వార్డు, గుండె సంబంధిత సెంటర్, కళ్ల చికిత్స కేంద్రం, గర్భిణీ స్త్రీల వార్డ్, మైత్రి ట్రాన్స్ క్లినిక్, మందులు, సరుకులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ అధికారులతో కలిసి ఆసుపత్రి మొత్తం తిరిగి నూతనంగా నిర్మిస్తున్న భవనాలను పరిశీలించారు. కావలసిన వసతి ఏర్పాట్లపై, పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. దివ్యాంగులచే నిర్వహిస్తున్న పెయిడ్ పార్కింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి పథకంలో భాగంగా హాస్పటల్ లో నడుపుతున్న క్యాంటీన్ ను కలెక్టర్ సందర్శించారు. నిర్వాహకులతో ముచ్చటించారు. వైద్య కోసం వచ్చే వారికి, వారి సహాయకులకు మంచి రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించవద్దని సూచించారు.

ఆనతరం హాస్పటల్ లో రోగులకు, వారి సహాయకులకు సత్యసాయి సేవా అన్నదానం కార్యక్రమంలో కలెక్టర్ భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని అధికారులకు సూచించారు.

ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు వివరించారు. హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు వైద్య సౌకర్యాలు కల్పించమని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ బి. కిరణ్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రాంతాల్లోనూ దర్జాగా ప్రభుత్వ భూముల కబ్జా..

**సర్వే చేపట్టిన రెవెన్యూ విభాగం**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మార్చి - 04(అక్షరం న్యూస్ )

గత కొద్ది కాలంగా సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ప్రారంభమైన ఆక్రమిత ప్రభుత్వ భూముల సర్వే, పల్లె ప్రాంతాలకు కూడా విస్తరించింది. దీంతో భూ కబ్జాదారుల బాగోతం వెలుగు చూస్తున్నది. పల్లె ప్రాంతాల్లో భూ కబ్జాలపై ప్రభుత్వ యంత్రాంగానికి ఫిర్యాదులు అందడంతో, రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ భూముల పరిరక్షణకు సర్వే కార్యక్రమాలను చేపట్టింది. గత ప్రభుత్వ హాయంలో మకుటం లేని మహారాజులుగా కొలువుతీరిన కొందరి, భూకబ్జా ఘటనలు వెలుగు చూస్తున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము మోహినికుంటలో రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ భూమి పరిరక్షణ పేరిట సర్వేకు శ్రీకారం చుట్టారు.ఉన్న ప్రభుత్వ భూముల లేక్కను తెల్చేలా రెవెన్యూ బృందాలు పరిశీలించంగా సుమారు ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురై అనేక అక్రమ నిర్మాణాలు వెలిసినట్లు గుర్తించారు. ప్రభుత్వ భూములు కబ్జాలకు గురికాకుండా ఉన్న భూములను ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించేలా చర్యలు తీసుకునేందుకు రెవెన్యూ యంత్రాంగం ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ భూముల లేక్కను తెల్చి జిల్లా కలెక్టర్ సమర్పించనునట్లు సమాచారంసర్వే నంబర్ 334 లో 70% సర్వే జరిపింది ఇంకను 30% సర్వే చేయాల్సి ఉంది.ఈ సర్వే నెంబర్ లో 36.12 ఎకరాల భూమి ఉండడగా, ఇప్పటి వరకు జరిగిన భూమి సర్వే ద్వారా సుమారు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారు.

ఈ సర్వే నంబర్ పూర్తిస్థాయిలో సర్వే జరిపితే మరో అయిదు ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇదేగాక మరో నాలుగు ఐదు సర్వే నంబర్ల భూమిని సర్వే చేస్తే, ప్రభుత్వ భూమి అక్రమాలు మరింత వెలుగు చూస్తాయని గ్రామస్తులు తెలిపారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి 9వ వర్ధంతి కి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి /వైరా 4 (అక్షరంన్యూస్)

దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.స్వర్గీయ కీ"శే రాంరెడ్డి వెంకటరెడ్డి జిల్లా లో మంత్రిగా వుండి ప్రజల మన్నానులు పొందిన గొప్ప నాయకుడు ప్రజా జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర పోషించి అభివృద్ధి పథంలో ఖమ్మం జిల్లా ని సస్యశ్యామలం

చేసిన గొప్ప నాయకత్వం కలిగిన వ్యక్తి అని కొనియాడారు అదే విధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.స్వర్గీయ రాంరెడ్డి వెంకటరెడ్డి పాత లింగాల గ్రామ సర్పంచ్ స్థాయి నుంచి ఎల్ ఎం బి డైరెక్టర్ డిసిసి ఉపాధ్యక్షులుగా మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మన్ననలు పొందిన గొప్ప నాయకుడని ఈ సందర్భంగా కొనియాడారు.. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, సూరంపల్లి రామారావు, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెగ్రిపోతుల అంజనీ, ధర్నా రాజశేఖర్, ఆది ఆనందరావు, జవ్వాజి నాగరాజు, కోటేష్ నాయక్, తోటకూర గోపి, షేక్ జాన్ పాషా (గన్ను),ధరావత్ శంకర్ నాయక్, తెళ్ళురి వీరయ్య, ఐఏఎస్ నాగేశ్వరరావు, మెరుగు వెంకటి, వాంకుడోత్ బిక్య, రామ్ లాల్, నారపోగు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 04 : రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మహ్మద్ మొహసిన్ ను కలిసి మయాసంగి సీజన్ లో వేసిన పంటలు దెబ్బతిన కుండా రైతులకు సాగునీరు అందించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంటలపై రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి దేవాదుల రిజర్వాయర్ల నుండి సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి దేవాదుల కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తహసిల్దార్ ను కలిసిన వారిలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పొదల లవ కుమార్, చిట్యాల నరేందర్,బీరయ్య సోమయ్య,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## వైరా తహసీల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు నమునని పరిశీలించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి /వైరా 4 (అక్షరంన్యూస్)

వైరా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం నందు నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటిని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి ఇల్లు ఇవ్వాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది దాంట్లో భాగంగా స్థానిక ఎమ్మార్వో ఆఫీసులో ఇందిరమ్మ ఇళ్ల నమూనా ని నిర్మించితే ప్రజలు దాన్ని చూసి అదే విధంగా ఐదు లక్షల వ్యయంతో కట్టుకోవడానికి అనువైన విధంగా ఉంటదని సందర్శనార్థం దీన్ని నిర్మించడం జరిగింది. ప్రతి ఒక్కరు ఈ నమూనాన్ని పరిశీలించుకొని ఎవరైతే లబ్ధిదారులు ఉంటారో వారు ఈ విధంగా ఇల్లు కట్టుకోవాలని దానికి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యేగా మీ పక్షాన ఉండి ప్రతి పేదవాడు కలను సహకారం చేసే విధంగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మాజీ మార్క్ ఫైట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, వీరంశెట్టి సీతారాములు, నారవనేని అశోక్, ఆది ఆనందరావు, కర్నాటి హనుమంతరావు, గద్దె మల్లికార్జున్, తెళ్ళురి వీరయ్య, నాగనబోయిన కృష్ణ, యంగల కృష్ణ, లక్ష్మణ్ నాయక్, వేల్పుల భరత్, కంభంపాటి సత్యనారాయణ, కట్ల సాయి, తదితర గార్లు పాల్గొన్నారు.

## బిగ్‌బాస్9 సీజన్‌కు హెూస్ట్‌గా విజయ్‌దేవరకొండ

బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగుకి ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 8 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కి సిద్ధమవుతుంది. ఇక 9వ సీజన్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే కొత్త సీజన్‌కి కొత్త హెూస్ట్ రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వచ్చిన 8 సీజనలలో మొదటి సీజన్‌కి అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హెూస్ట్ చేయగా ఆ తర్వాత వచ్చిన సెకండ్ సీజన్‌కి నాని వ్యాఖ్యతగా వ్యవహరించాడు. ఇక మూడవ సీజన్ నుంచి ఇప్పటివరకు సక్సెస్‌ఫుల్ హెూస్ట్‌గా రాణిస్తున్నాడు కింగ్ నాగార్జున. అయితే తాజాగా వచ్చే కొత్త సీజన్‌కి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ హెూస్ట్‌గా చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీపికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ వార్త విన్న విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. కాగా ఇందుకు సంబంధించి బిగ్ బాస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్‌డమ్ అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై సూర్య దేవర నాగవంశీ నిర్మిస్తుండగా.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రం మే 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## మాధురిని రక్తంవచ్చేలా ముద్దుపెట్టిన హీరో



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మాధురి దీక్షిత్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన నటనతో 1980-90ల్లో బాలీవుడ్‌ని ఓ ఊపు ఊపేసింది. దాదాపు 70కి పైగా చిత్రాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన డ్యాన్స్‌తో పాటు న టనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. అయితే 'బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్'గా పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ కెరీర్‌లో కూడా ఒక మరిచిపోలేని చేదు సంఘటన ఉంది. తన కెరీర్‌లో బిగినింగ్ టైంలో వినోద్ ఖన్నాతో చేసిన ఒక మూవీలో ఈ ఘటన జరిగింది. 1984లో "అబోధ్" సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది మాధురి దీక్షిత్. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ నటి. అయితే 1988లో బాలీవుడ్ సీనియర్ నటుడు వినోద్ ఖన్నా ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం దయావన్. 1987లో కమల్ హాసన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం నాయకన్ సినిమాకి ఇది రీమేక్‌గా తెరకెక్కింది. ఈ చిత్రంలో మాధూరి కథానాయికగా నటించగా.. ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా వినోద్ ఖాన్నా మాధూరి పెదవులు కొరకడం అప్పట్లో పెద్ద వివాదానికి దారి తీసింది. చిత్ర షూటింగ్‌లో భాగంగా.. ఆజ్ ఫిర్ తుమ్ పే ప్యార్ ఆయా హైపాట చిత్రీకరిస్తుండగా.. వినోద్ మాధురిని ముద్దు పెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ సీన్ కంప్లీట్ అయ్యి దర్శకుడు కట్ చెప్పిన అనంతరం కూడా వినోద్ మాధూరిని ముద్దు పెట్టుకోవడం ఆపకపోగా.. ఆమె పెదవి కొరకడంతో రక్తం కారి ఆమె ఏడ్చినట్లు నివేదికలు తెలిపాయి. దీంతో షూటింగ్ అనంతరం మాధురికి వినోద్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.

# నల్లగొండ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 04 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం నల్లగొండ శ్రీ సీతారామ లక్ష్మీ నృసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆయన నల్లగొండ దేవస్థానాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన ఆలయ పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు వీలుగా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల కొంగుబంగారమైన శ్రీ సీతారామ లక్ష్మీ నృసింహస్వామి వారి జాతరకు కరీంనగర్ జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాలను నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తుంటారని, ఇక్కడికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్యంగా రథోత్సవం, బండ్లు తిరిగే రోజు ఎలాంటి అపశృతులు దొర్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.

### వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



నల్లగొండ దేవస్థానంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. తిమ్మాపూర్ మండలం రామకష్ణ కాలనీకి చెందిన గొరిటాల సతీష్ వాటర్ ప్లాంట్ ను దేవస్థానానికి బహూకరించారని, భక్తుల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ప్లాంట్ అందజేయడం మహత్కార్యమంటూ ధాత సతీష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బండారు లక్ష్మణ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కొత్త తిరుపతిరెడ్డి,గంద్ర శ్రీనివాస్, దేవస్థానం డైరెక్టర్లు గాజుల అంజయ్య,బూత్కూరి శ్రీనివాస్, కందుకూరి లక్ష్మిరాజం, జినుక శ్రీనివాస్, మార్క మొండయ్య, రొడ్డ సాగర్, పూజారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి కొనుగోళ్ల లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మార్కెట్ లో జరుగుతున్న కొనుగోళ్ల జాప్యం పై ఆగ్రహం...
- మిర్చిని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని అధికారులకు అదేశాలు..
- ఖమ్మం మిర్చి యార్డును ఆకస్మికంగాతనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ .



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)

నాణ్యమైన మిర్చికి ధర తగ్గించి, మిర్చి

కొనుగోలు విషయమై రైతులను ట్రేడర్లు మోసం చేస్తే ఏమాత్రం ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హెచ్చరించారు.

నాణ్యత మేరకు మిర్చికి ధర రావడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిర్చి మార్కెట్ ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిర్చి యార్డును కళియతిరిగి కొనుగోళ్ళను పరిశీలించారు. గిట్టుబాటు ధరకే మిర్చి కొనుగోలు చేయాలని వ్యాపారులకు కలెక్టర్ సూచించారు. తేమశాతం కోసం మిరపకాయలు పట్టుకుని నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, సరుకు బాగానే ఉన్నా తక్కువ ధర చెల్లిస్తున్నందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతను వ్యాపారులు ఎలా నిర్ధారిస్తారని అధికారులను ప్రశ్నించారు. మార్కెట్?కు వచ్చిన కలెక్టర్ తో మిర్చి రైతులు, మిర్చి ధరలు గణనీయంగా తగ్గిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. జెండా పాటకు వేలం వ్యత్యాసంతో వ్యాపారులు మిర్చి కొనుగోళ్లు చేస్తున్నారు. దీంతో చాలా నష్టాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. రైతులతో మాట్లాడిన కలెక్టర్ వారికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి మిర్చి కొనుగోళ్లలో జాప్యం చేయకూడదని, అన్నదాతలకు వెంటనే చెల్లింపులు చేయాలని వ్యాపారులకు అన్నారు.

మిర్చి పంట కొనుగోళ్లు సాగుతున్న తీరుపై, జెండా పాటకు, రైతుకు దక్కే ధరకు పొంతన లేదని, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదంటూ అధికారులను హెచ్చరించారు. నాణ్యత పేరుతో రైతులను ఖరీదుదారులు నష్ట పరిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వారి లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి బస్తా కొనుగోలు అయ్యే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో రైతులెవరూ ఆందోళన చెందవద్దని ధైర్యపరిచారు. రైతులకు ఇబ్బంది కలిగించే చర్యలు ఏవరు చేసిన ఉపేక్షించబోమని అన్నారు. అన్నదాతలకు న్యాయం జరిగేలా అధికారులు వారికి అండగా ఉండాలని ఆదేశించారు.ఖమ్మం మార్కెట్ లో రైతులకు గిట్టుబాటు ధర అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని అన్నారు. వ్యాపార లావాదేవీలను, సరుకు నాణ్యతను మార్కెట్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఇతర శాఖలను సమన్వయం చేసుకుని, రైతుకు సరైన ధర లభించేలా చర్యలు చేపట్టాలన్నారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్..

- సీతారామతో గోదావరి కృష్ణా జలాలు అనుసంధానం..
- వైరా ప్రాజెక్టులోకి గోదావరి జలాలు..
- సస్యశ్యామలం కానున్న సాగర్ ఆయకట్టు ప్రాంతాలు..
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 4 (అక్షరంన్యూస్)

సీతారామ ప్రాజెక్ట్ పూర్తిచేసి కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించుకుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మరియు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, రైతులకు మరియు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడమే కాక అభివృద్ధి చేయటం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు నుండి గోదావరి జలాలను రాజీవ్ కెనాల్ ద్వారా వైరా రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయడం జరిగిందని దీంతో సాగర్ ఆయకట్ట పరిధిలో రైతులు కళ్ళల్లో ఆనందం వెల్లి విరుస్తుందని అన్నారు. గోదావరి నది కృష్ణా నదీ జలాల అనుసందానం కోసం ఎంతో మంది రైతులు తమ విలువైన భూములను వదులుకొని ప్రభుత్వానికి సహకరించినందుకు ఆ కాలువలో నీరు రావటం, అదే రోజు భూముల రైతుల ఖాతాల్లోకి డబ్బులు రావడం శుభసూచికమని, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం చాకచక్యంగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి అతి తొందరగా రైతాంగానికి సాగునీరు అందించడంలో, అదే రోజు భూనిర్వాసితులకు డబ్బులు వారి ఖాతాలలో జమ చేసేందకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి,జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డికి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాసు నాయక్ కి ఖమ్మం జిల్లా రైతాంగం తరపున, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

దాదాపు మూడు నియోజక వర్గాల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దగ్గరుండి పనులను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు , జిల్లా ఓబిసి సెల్ అద్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కిసాన్, ఎస్ సి సెల్, మైనారిటీ సెల్ అద్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,

జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బోయిన వేణు,పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అద్యక్షులు బచ్చలికూరి నాగరాజు,గుడిపూడి వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రోదయం

## సిరాజ్‌తో డేటింగ్‌పై నోరువిప్పిన బిగ్‌బాస్ బ్యూటీ



ఇండియన్ స్టార్ క్రికెటర్‌లు, బాలీవుడ్ హీరోయిన్‌ల మధ్య డేటింగ్ వార్తలు రావడం సహజమే అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు క్రీడ ప్రముఖులు సినీ నటుల మధ్య వార్తలు రాగా.. అందులో కొన్ని నిజం కూడా అయ్యాయి. అయితే తాజాగా స్టార్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌తో బిగ్‌బాస్ 13 ఫేమ్ నటి మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. దీనికి ముఖ్య కారణం సిరాజ్, మహిరాలు ఇన్‌స్టాగ్రామ్ ఒకరినొకరు ఫాలో అవ్వడమే. అయితే ఈ ఫాలోయింగ్ లైక్‌ల వరకు వెళ్లడంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారా అని గాసిప్స్ స్టార్ట్ అయ్యాయి. అయితే ఈ పుకార్లపై తాజాగా స్పందించింది మహిరా శర్మ. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నేను ఎవరినీ డేట్ చేయడం లేదు. సిరాజ్‌తో డేటింగ్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదు. పబ్లిక్ ఫిగర్‌గా ఇలాంటి పుకార్లను ఎదుర్కోవడం సర్వసాధారణం. అభిమానులు తమకు నచ్చిన విధంగా ఎవరితోనైనా లింక్‌లు పెడుతారు. ఇంతకుముందు బిగ్ బాస్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటివి జరిగాయంటూ మహిరా చెప్పుకోచ్చింది.

## ఆ ముద్దు జీవితాంతం గుర్తిండిపోతుంది : నాగచైతన్య




అక్కినేని మూడో వారసుడు నాగ చైతన్య ఈ మధ్య కాలంలో తెగ హాట్ టాపిక్ అవుతున్నాడు. పెళ్లిళ్లు, సినిమాలతో చైతూ పేరు మారుమ్రోగిపోతుంది. ముందుగా చైతూ ఏ మాయ చేశావే సినిమా సమయంలో సమంతతో ప్రేమలో పడి ఆ తర్వాత పెళ్లి చేసుకున్నాడు. కొన్నాళ్లు మంచిగానే ఉన్న ఈ జంట 2021లో విడాకులు తీసుకున్నారు. వారి నిర్ణయం అందరిని ఆశ్చర్యపరచింది. అసలు ఎంతో అన్యోన్యంగా ఉండే ఈ జంట ఈ విడాకులు తీసుకోవడానికి గల కారణం ఏంటనేది ఇప్పటికీ ఎవరికి తెలియదు. ఇక సమంత నుండి విడిపోయిన తర్వాత కొన్నాళ్ల పాటు సింగిల్‌గా ఉన్న నాగ చైతన్య మరో టాలీవుడ్ నటి శోభిత ధూళిపాళ్లతో ప్రేమాయణం నడిపి ఆమెని పెళ్లి చేసుకున్నాడు. వీరి పెళ్లి అన్నపూర్ణ స్టూడియోలో అట్టహాసంగా జరిగింది. ఇక ఈ జంట కూడా అడపాదడపా తళుక్కున మెరుస్తూ అందరిని దృష్టిని ఆకర్షిస్తున్నారు. అయితే నాగ చైతన్యని రానా ఇంటర్వ్యూ చేసిన పాత వీడియో ఒకటి నెట్టింట తెగ హల్‌చల్ చేస్తుంది. ఇందులో రానా.. చైతూని తొలి ముద్దు అనుభవం గురించి అడగగా, తాను తొమ్మిదో తరగతిలోనే మొదటి ముద్ద ఇచ్చిన విషయాన్ని బయటపెట్టారు. అప్పుడు ఇచ్చిన ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది అంటూ నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకు రావడం విశేషం. ఇక ఇదే సమయంలో ఓ అభిమాని తనతో ..సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పిందట. ఇది తనకు జీవితాంతం గుర్తుండే జ్ఞాపకం అని కూడా చైతూ అన్నారు.

## కుల్‌దీప్ యాదవ్‌పై రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆగ్రహం



సెమీఫైనల్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్‌మన్ విరాట్ కోహ్లీ, స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసీస్ ఇన్నింగ్స్‌లో 32వ ఓవర్‌లో స్టీవ్ స్మిత్ కుల్‌దీప్ బౌలింగ్‌లో మిడ్‌వికెట్ దిశగా షాట్ ఆడి సింగిల్ తీసేందుకు ప్రయత్నించాడు. విరాట్ కోహ్లీ బంతిని త్వరగా అందుకుని బౌలర్ వైపుకు గట్టిగా విసిరాడు. అయితే, కుల్‌దీప్ బంతి దిశగా కదలకుండా పక్కకు తప్పు కున్నాడు. ఈ సంఘటన రోహిత్‌కు అసహనాన్ని కలిగించింది. కవర్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న రోహిత్ బంతిని అందుకున్నప్పటికీ, కుల ్దీప్ యాదవ్ ప్రయత్నం చేయకపోవడం చూసి అసహనానికి లోన య్యాడు. దీంతో, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ కుల్‌దీప్‌పై ఆగ్రహంగా స్పందించారు. వారి రెచ్చగొట్టే రియాక్షన్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సోనాక్షి సిన్హా



హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు సుధీర్ బాబు. గతేడాది హరోంహర, మా నాన్న సూపర్ హీరో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇవి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ప్రస్తుతం జటాధర అనే సినిమా చేస్తున్నాడు. మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకి వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తుండగా.. తెలుగు, హిందీ బైలింగ్వల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి



ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాతో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్చి 08 నుంచి సోనాక్షి జటాధర షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవలే హీరమండి: డైమండ్ బజార్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకుంది సోనాక్షి.



## ఒకేసారి 500 మందితో హృతిక్, ఎన్‌టీఆర్ డ్యాన్స్

దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా సినిమాలోని పాట కోసమే ఏకంగా 500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దింపినట్లు వార్తలు వస్తున్నాయి. 500 మంది డ్యాన్సర్లతో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్‌లు ఏ రేంజ్‌లో ఊగిపోతాయో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ మధ్య వచ్చే ఈ డ్యాన్స్ లో మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త గీతాన్ని తీర్చిదిద్దుతుంది చిత్రబృందం. యష్‌రాజ్ స్టూడియోలో ప్రస్తుతం ఈ డ్యాన్స్ షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం.



# క్రీడోదయం

## గిల్ క్యాచ్‌పై వివాదం..

ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో జరుగుతోన్న మ్యాచ్‌లో భారత స్టార్ శుభ్‌మాన్ గిల్ అద్భుతమైన క్యాచ్ పట్టాడు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతోన్న ఈ మ్యాచ్‌లో వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్ క్యాచ్‌ను అందుకున్న గిల్.. టీమిండియాకు భారీ ఊరటనిచ్చాడు. హెడ్ ఔట్ అవ్వగానే, టీం ఇండియా మైదానంలో బిగ్గరగా సంబరాలు చేసుకోవడం ప్రారంభించింది. అభిమానులు స్టేడియంలో డ్యాన్స్‌లు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో మైదానంలో ఏదో జరిగింది. అది అందరినీ ఆశ్చర్యపరిచింది. హెడ్ క్యాచ్ తీసుకున్న తర్వాత, శుభ్‌మాన్ గిల్‌ను అంపైర్ హెచ్చరించాడు. మొదట్లో జనాలకు ఈ విషయం అర్థం కాలేదు. కానీ, టీవీ రీప్లే చూపించినప్పుడు అంతా స్పష్టమైంది. వరుణ్ బంతిని పట్టుకున్న తర్వాత, గిల్ వెంటనే తన చేతిలోని బంతిని కిందకు విసిరి సంబరాలు



చేసుకోవడం ప్రారంభించాడు. శుభమాన్ గిల్ చర్యను అంపైర్ చూశాడు. హెడ్ ??పెవిలియన్‌కు తిరిగి వచ్చిన తర్వాత, ఆన్-ఫీల్డ్ అంపైర్ గిల్‌కు ఫోన్ చేసి హెచ్చరించాడు. బంతిని పట్టుకున్న తర్వాత కొన్ని క్షణాలు తన చేతిలో ఉంచుకోమని అతనికి సూచించాడు. అంపైర్ సలహాను గిల్ అంగీకరించాడు. విషయం అక్కడితో ముగిసింది. ట్రావిస్ హెడ్ ఎల్లప్పుడూ భారతదేశానికి వ్యతిరేకంగా అద్భుతంగా ప్రదర్శన చేస్తుంటాడు. అయితే, ఈ మ్యాచ్‌లో అతను భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. వరుణ్ చేతిలో ఔట్ అయ్యే ముందు అతను 33 బంతుల్లో 39 పరుగులు చేశాడు. ఈ సమయంలో, హెడ్ బ్యాట్ నుంచి 5 ఫోర్లు, 2 సిక్సర్లు వచ్చాయి. గాయపడిన మాథ్యూ షార్ట్ స్థానంలో జట్టులోకి వచ్చిన కూపర్ కొన్నోలీ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. తన తొలి మ్యాచ్‌లో తొమ్మిది బంతులు ఎదుర్కొన్నప్పటికీ ఖాతా తెరవలేకపోయాడు. అతను మహమ్మద్ షమీ బౌలింగ్‌లో వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ చేతికి చిక్కాడు.

## స్మిత్ కాపాడిన ఐసీసీ రూల్..

ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో తొలి సెమీఫైనల్ మ్యాచ్ భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతోంది. దుబాయ్‌లో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్స్‌కు అదృష్టం మాములుగా లేదు. మ్యాచ్ సమయంలో చాలా ఆశ్చర్యకరమైన సంఘటన జరిగింది. దీంతో ఆసీస్ ఆటగాళ్లు నక్కతోక తొక్కి వచ్చారంటూ ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు. కంగారూ జట్టు కెప్టెన్ స్టీవ్ స్మిత్ నేడు లక్‌తో బతికిపోయాడు. అక్షర్ పటేల్ వేసిన 14వ ఓవర్ చివరి బంతిని అతను డిఫెండ్ చేసుకోవడానికి ప్రయత్నించాడు. కానీ, బంతి ప్యాడ్ అంచును తీసుకొని స్టంప్‌లను తాకింది. అయినప్పటికీ, అతను ఔట్ కాకుండా సేవ్ అయ్యాడు. ఐసీసీ నియమం కారణంగా అతనికి అవుట్ ఇవ్వలేదు. ఐసీసీ నియమాలను తెలుసుకునే ముందు, స్మిత్‌ను ఎందుకు అవుట్ చేయలేదో తెలుసుకుందాం? నిజానికి, స్మిత్ బంతిని ఆడిన తర్వాత, అది నెమ్మదిగా దొర్లుతూ ఆఫ్-స్టంప్ బేస్‌ను తాకింది. ఇక్కడ అదృష్టం స్మిత్ కు అనుకూలంగా ఉండటంతో బెయిల్ పడలేదు. దీని కారణంగా స్మిత్‌ను అవుట్ చేయలేదు. ఇప్పుడు ఐసీసీ నియమాలు ఏమి చెబుతాయో తెలుసుకుందాం. నిజానికి, ఎంసీసీ చట్టం 29 ప్రకారం, ఏదైనా బ్యాట్స్‌మన్‌ను అవుట్ చేయాలంటే, స్టంప్ పై నుంచి కనీసం ఒక బెయిల్‌ను పూర్తిగా తొలగించడం అవసరం. ఇది జరగకపోతే, కనీసం ఒక వికెట్ అయినా పడిపోవాలి. అప్పుడే బ్యాట్స్‌మన్‌ను అవుట్‌గా పరిగణిస్తారు. స్మిత్‌కు ఈ రెండూ జరగలేదు. అందుకే అతను ఔట్ కాకుండా సేవ అయ్యాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609